# మన క్రాంతి

KR TV

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 01 సంచిక 147 | ఆదివారం 27 ఏప్రిల్ 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-


## ప్రగతిపథంలో తెలంగాణ

### ప్రజా ప్రభుత్వ సంకల్పం


2 లో

ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపర్చే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, పెట్టుబడుల ఆహ్వానం, ఉద్యోగ సృష్టి, పర్యావరణ పరిరక్షణ పరంగా తీసుకుంటున్న చర్యలను ప్రపంచానికి తెలియజేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి "భారత్ సమ్మిట్" వేదికగా పేర్కొన్నారు. "తెలంగాణ రైజింగ్" అనే కొత్త ప్రస్తావనతో రాష్ట్ర అభివృద్ధి గాథను ప్రపంచం ముందుంచాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు ఇంకా అనేక రంగాల్లో మద్దతు అవసరమని వివరించారు.

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు విద్యార్థులు, కార్మికులు, రైతులు, మహిళలు చేసిన దీర్ఘకాల పోరాటాన్ని గుర్తు చేస్తూ, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని వెల్లడించారు. వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ 25 లక్షల మంది రైతులకు రూ.20 వేల కోట్ల రుణ మాఫీని ప్రకటించారు. పంట పెట్టుబడికి రైతులకు ఎకరానికి రూ.12 వేలు, అలాగే భూమి లేని వ్యవసాయ కార్మికులకు కూడా అదే స్థాయిలో ఆర్థిక సహాయం అందిస్తున్నారు.

రైతులకు కనీస మద్దతు ధరకు అదనంగా ప్రతి క్వింటాలుకు రూ.500 బోనస్ ఇచ్చి ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు.


2 లో

## కర్రెగుట్టలో

# భారీ ఎన్‌కౌంటర్..

## 28 మంది మావోయిస్టులు మృతి..!

తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో మరోసారి భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు తెలిసింది.

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దు కర్రెగుట్టలో కేంద్ర పారామిలటరీ బలగాల నేతృత్వంలో ఐదు రోజులుగా కూంబింగ్ ఆపరేషన్ కొనసాగుతోంది. మావోయిస్టు మోస్ట్ వాంటెడ్ కీలక నేతలు హిడ్మా, దేవా టార్గెట్‌గా జరుగుతున్న ఈ ఆపరేషన్‌లో మూడు రాష్ట్రాల నుంచి 20 వేల మందికి పైగా బలగాలు పాల్గొన్నాయి. ఈ క్రమంలోనే శనివారం ఉదయం కర్రెగుట్టలో మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య భీకర కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మరణించారని సమాచారం.


2 లో

## రాజకీయాల్లోకి కొత్త జనరేషన్ రావాలి

### : రాహుల్ గాంధీ

ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయని.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పుడంతా మోడ్రన్ రాజకీయమేనని.. ఆధునిక సోషల్ మీడియాతో అంతా మారిపోయిందంటూ చెప్పుకొచ్చారు. నిన్ననే ఇక్కడకు రావాల్సిన ఉన్నా.. కశ్మీర్‌కు వెళ్లడంతో రాలేకపోయాయన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాళేశ్వరం దెబ్బతింది: ఉత్తమ్ కుమార్ రెడ్డి


2 లో

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో నాసిరకం పనులు జరిగాయని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు ప్రమాదం పొంచి ఉందని, ఈ విషయాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక స్పష్టంగా వెల్లడించిందని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ భారత్ సమ్మిట్‌లో మీడియాతో మాట్లాడుతూ, లక్షల కోట్ల రూపాయలు వృథా చేసే తప్పులు ఇతర దేశాలలో అయితే కఠినమైన శిక్షలు ఎదుర్కొంటారని ఆయన అన్నారు.

## రక్షణ,భద్రత దళాల కార్యకలాపాల లైవ్ ప్రసారం చేయొద్దు


2 లో

అన్ని మీడియా ఛానెళ్లకు కేంద్రం హెచ్చరిక..

## పాక్ వెన్నులో వణుకుపుట్టేలా చర్యలుంటాయ్ - బండి సంజయ్

- తుపాకీ పట్టినోడు ఆ తుపాకికే బలిగాక తప్పదు
- ఉగ్రవాదుల రాక్షసత్వానికి పరాకాష్ట పెహల్గామ్ ఘటన
- 30 ఏళ్లుగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్నామని ఆ దేశ రక్షణ మంత్రి అంగీకరించారు
- బిచ్చమెత్తుకునే దుస్థితికి చేరినా పాక్ బుద్ధి మారడం లేదు

2 లో

# ఉగ్రవాదుల ఏరివేతకు "ఆపరేషన్ క్లీన్-అప్"

- జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి
- 14 మంది ఉగ్రవాదుల జాబితా విడుదల
- వాళ్లను హతం చేయడానికి అన్నీ ప్లాన్స్ సిద్ధం
- జమ్మూ కశ్మీర్‌లో ఆపరేషన్ క్లీన్-అప్


2 లో

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత దేశవ్యాప్తంగా దుఃఖం, కోపం అలుముకున్నాయి. ఇదిలా ఉండగా.. ఉగ్రదాడుల్లో చురుకుగా పాల్గొంటున్న 14 మంది స్థానిక ఉగ్రవాదుల జాబితాను నిఘా సంస్థలు సిద్ధం చేశాయి. ఈ స్థానిక ఉగ్రవాదులు పాకిస్థాన్ ఉగ్రవాదులకు కీలక మద్దతుదారులుగా సంస్థలు పేర్కొంటున్నాయి. ఉగ్రవాదులకు మద్దతు, రవాణా సహాయం, ఉగ్రవాదులకు ఆశ్రయం, వనరులను సమకూరుస్తున్నారని తేల్చాయి. ఈ 14 మంది ఉగ్రవాదుల లిస్ట్‌ను జాతీయ మీడియా సంస్థ "ఆజ్ తక్" వెల్లడించింది. వారిని ఒక్కొక్కరిగా హతం చేయాలని భద్రతా దళాలు నిర్ణయించుకున్నాయి. వాళ్లను హతం చేయడానికి అన్నీ ప్లాన్స్ సిద్ధమయ్యాయి. ముందుగా.. ఈ ఉగ్రవాదులను ఒక్కొక్కరిగా భద్రతా దళాలు మట్టుబెడతాయి. వారి ఇళ్లను నేల మట్టం చేస్తారు. జమ్మూ కశ్మీర్‌లో ఆపరేషన్ క్లీన్-అప్ లో భాగంగా ఏ ఉగ్రవాది కూడా తప్పించుకోలేరని భద్రతా సంస్థలు స్పష్టం చేశాయి.

# బీఆర్ఎస్ @25

## గులాబీ పండుగకు రెడీ

- ఎల్కతుర్తిలో నేడే బీఆర్ఎస్ రజతోత్సవ సభ
- కేసిఆర్ ఏం మాట్లాడుతారని సర్వత్రా ఉత్కంఠ
- ఎల్కతుర్తి పరిసరాలు గులాబీమయం
- 6 అంబులెన్సులు, 12 వైద్య శిబిరాలు
- ఆవరణంలో 23 భారీ ఎల్ఈడీ స్క్రీన్లు
- 1,200 టెంపరరీ మరుగుదొడ్ల ఏర్పాటు
- భారీఫ్లెక్సీలు, కటౌట్లు, గులాబీ తోరణాలు


2 లో

బీఆర్ఎస్ 25 ఏళ్ల రజతోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా ఎల్కతుర్తి మండలంలో ఇవాళ నిర్వహించనున్న సభకు సర్వం సిద్ధమైంది. ఈ సందర్భంగా వరంగల్ నగరాన్ని గులాబీ వాతావరణంతో అలంకరించారు. ఈ రజతోత్సవ సభను భవ్యంగా నిర్వహించేందుకు ఉమ్మడి వరంగల్ జిల్లా నేతలు భారీ స్థాయిలో ఏర్పాట్లు చేశారు. సభ వేదికను 1,200 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేశారు. వేదికపై 500 మందికి కూర్చునే అవకాశాన్ని కల్పించారు. వీఐపీల కోసం లక్ష కుర్చీలను ఏర్పాటు చేశారు. సభకు దాదాపు పది లక్షల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. రాష్ట్రం నలుమూలల నుండి ప్రజలను తీసుకొచ్చేందుకు ప్రత్యేక రవాణా ఏర్పాట్లు పూర్తి చేశారు.

## నేటిమాట

జీవితంలో అస్సలు సాధ్యం కాని ప్రయాణం అంటే.. అసలు ప్రారంభించనిదే. అసలు ప్రారంభించని పనే అసాధ్యంగా కనిపిస్తుంది :



ఆంథోనీ రాబిన్స్

## కేసీఆర్ సభపై ప్రజలకన్నా కాంగ్రెస్ నేతలకు ఎక్కువ ఆసక్తి

### : హరీష్ రావు


2 లో

తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిలబడుతుందని మాజీ మంత్రి హరీష్ రావు స్పష్టం చేశారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఏర్పాటు చేస్తున్న బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. సభకు హాజరయ్యే కార్యకర్తలు, నాయకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్‌కు బ్రేక్


2 లో

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 63 రోజులుగా కొనసాగిన రెస్క్యూ ప్రయత్నాలు ఒకసారి నిలిచిపోయాయి. టన్నెల్‌లో పేరుకున్న బురదను పూర్తిగా తొలగించారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ఎనిమిది మందిలో ఇద్దరి మృతదేహాలను మాత్రమే వెలికితీయగలిగారు. మిగిలిన ఆరుగురి అవశేషాల కోసం 260 మీటర్ల వరకూ బురద, టన్నెల్ బోరింగ్ మిషన్ (టీబీఎం) శిథిలాలను తొలగించారు. అయితే, ఇంకా మిగిలిన 50 మీటర్ల ప్రాంతం ప్రమాదకరంగా ఉన్నట్లు గుర్తించడంతో, అక్కడ కంచె ఏర్పాటు చేసి మరింత సహాయక చర్యలను నిలిపివేశారు.

## మీ మౌనం దేనికి సంకేతం..


2 లో

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ హైదరాబాద్ పర్యటనపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ పర్యటనకు సంబంధించి సోషల్ మీడియా ఎక్స్ వేదికగా కవిత పలు ప్రశ్నలు సంధించారు. దారి తప్పి తెలంగాణకు వస్తున్న ఎన్నికల గాంధీకి స్వాగతం అంటూ ఎమ్మెల్సీ ఎద్దేవా చేశారు. మోసపూరిత హామీలు, అబద్ధపు వాగ్దానాలతో తెలంగాణ ప్రజలను రాహుల్ గాంధీ మోసగించారంటూ విమర్శలు గుప్పించారు. హైదరాబాద్ పర్యటనలో లాఠీ దెబ్బలు తిన్న సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులను రాహుల్ గాంధీ పరామర్శించాలని డిమాండ్ చేశారు.

## మీ మౌనం దేనికి సంకేతం.. రాహుల్‌కు కవిత సూటి ప్రశ్న

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం 16 నెలల పాలనలో ప్రజలను రాచిరంపాన పెట్టిందంటూ వ్యాఖ్యలు చేశారు. హైడ్రా, మూసీ పేరుతో ప్రజల మీదికి బుల్డోజర్లు పంపిందని.. లగచర్ల బంజారా ఆడబిడ్డలపై అర్ధరాత్రి వేళ అఘాయిత్యాలకు ఒడిగట్టిందంటూ ఫైర్ అయ్యారు. సర్కారు దుశ్చర్యకు అడ్డంకిగా ఉన్నారని బంజారా యువతపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాగించిన ఈ రాక్షసకాండను జాతీయ మానవ హక్కుల కమిషన్ నిర్ధారించిందని తెలిపారు. కరెంట్ పోయిందని సోషల్ మీడియాలో పోస్ట్ పెడితే అరెస్టులు.. వేధింపులు.. బెదిరింపులకు గురిచేశారన్నారు. పచ్చని అడవిని సర్వనాశనం చేస్తున్నారని సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు నిరసనకు దిగితే వారిపై లాఠీల మోతలు, అక్రమ కేసులు, అరెస్టులతో ఇబ్బందులకు గురిచేశారన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని, ప్రియాంకా గాంధీని, రాహుల్ గాంధీని నమ్మి అధికారమిస్తే ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తీవ్ర నిర్బంధం, అణచివేతను బహుమతిగా ఇచ్చారంటూ వ్యాఖ్యలు చేశారు.

బీహార్‌లో గ్రూప్ –1 బాధితుల గోడు వినాలని వారి పక్షాన గళమెత్తిన మీరు.. తెలంగాణలో గ్రూప్ –1 అభ్యర్థుల ఆందోళనలపై ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ఇచ్చిన ఆరు గ్యారంటీల పరిస్థితి ఏమిటని నిలదీశారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని సగానికే పరిమితం చేశారని అన్నారు. దేశానికి ఆదర్శంగా నిలిచిన రైతుబంధు పథకానికి తూట్లు పొడిచి ఆ పథకాన్ని నిర్వీర్యం చేశారని... అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీయరెందుకని ప్రశ్నించారు. 'కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఏమైంది? మహిళలకు నెలకు రూ.2500 ఏమయ్యాయి? 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీలు ఎప్పుడు ఇస్తారు ? ఆరు గ్యారంటీలు, 420 హామీలను ఎప్పుడు అమలు చేస్తారు? ఎర్ర బుక్కు పట్టుకుని రాజ్యాంగాన్ని రక్షించాలంటూ దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మానవ హక్కులను మంటకలుపుతూ.. దమనకాండ కొనసాగిస్తూ.. ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తుంటే ఎందుకు మౌనంగా ఉన్నారు.. ? మీ మౌనం దేనికి సంకేతం?' అంటూ కవిత ప్రశ్నల వర్షం కురిపించారు.

# కర్రెగుట్టలో భారీ ఎన్‌కౌంటర్..

మొదటి పేజీ తరువాయి

అయితే, ఈ విషయాన్ని ఇంకా అధికారికంగా ధ్రువీకరించాల్సి ఉంది.

కర్రెగుట్టలో సుమారు వెయ్యి మంది మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. దీంతో ఆ ప్రాంతంలో భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. గుట్ట సమీపంలోని ప్రజలు బయటకు రావద్దని ఇప్పటికే ఆంక్షలు విధించారు. ఇక మావోయిస్టుల కోసం రాత్రి పగలు అనే తేడా లేకుండా డ్రోన్ల సాయంతో ఏజెన్సీని భద్రతాబలగాలు జల్లెడ పడుతున్నాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని గిరిజనులు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా, భద్రతా సిబ్బందికి 8 హెలికాప్టర్ల ద్వారా ఆయుధాలు, భోజనాలు, నీటిని సరఫరా చేస్తున్నారు.

## రాజకీయాల్లోకి కొత్త జనరేషన్ రావాలి: రాహుల్ గాంధీ

ప్రజాస్వామ్య రాజకీయాలు ప్రపంచవ్యాప్తంగా మారిపోయాయని.. పదేళ్ల క్రితం నాటి పరిస్థితులు ఇప్పుడు లేవంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. హెచ్ఐసీసీలో కొనసాగుతున్న భారత్ సమ్మిట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పుడంతా మోడ్రన్ రాజకీయమేనని.. ఆధునిక సోషల్ మీడియాతో అంతా మారిపోయిందంటూ చెప్పుకొచ్చారు. నిన్ననే ఇక్కడకు రావాల్సిన ఉన్నా.. కశ్మీర్‌కు వెళ్లడంతో రాలేకపోయాయన్నారు.

పాతతరం రాజకీయం ఓ రకంగా అంతరించిపోయిందని.. ప్రతిపక్షాలను అణచివేసే కార్యక్రమాలు జరుగుతున్నాయని రాహుల్ విమర్శలు గుప్పించారు. భారత్ జోడో యాత్రలో 4 వేల కిలోమీటర్లు నడిచానన్నారు. మీడియా స్వేచ్ఛకు సంకెళ్లు వేశారు. వాదన వినిపించేందుకు కొత్త దారులు వెతుక్కోవాల్సి వస్తుంది. రాజకీయాల్లోకి కొత్త జనరేషన్ రావాలంటూ ఆయన పిలుపునిచ్చారు.

విద్యా, వైద్యం తదితర అంశాలపై నూతన పాలసీలను రూపొందించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర చేశాను. దేశ పరిస్థితులను అర్థం చేసుకోవడానికి నా పాదయాత్ర ఎంతగానో ఉపయోగపడింది. విద్వేష రాజకీయాలను మార్చాలని అర్థం చేసుకున్నాను. ఎంతో మందిని కలిసిన తర్వాత చాలా విషయాలు తెలుసుకున్నాను. ఇండియాలో నూతన రాజకీయాలను నిర్మిద్దాం. అందరి ఆలోచనలు స్వీకరించి నూతన విధానాన్ని కొనసాగిద్దాం. పాదయాత్రలో ఒక వ్యక్తి వచ్చి ఐ లవ్ యూ అని చెప్పారు. ప్రేమ, ఆప్యాయతను ప్రజలతో పంచుకోవడం మొదలు పెట్టాను. పాదయాత్రలో అనేక మందిని కలిసిన తర్వాత విద్వేషపు బజారుల్లో ప్రేమ దుకాణాన్ని తెరిచానని స్లోగన్ తీసుకున్నాను" అని రాహుల్ పేర్కొన్నారు.

## రాజధానికి మరో 8 వేల ఎకరాల భూమి అవసరం

ఐదేళ్లపాటూ జగన్ తుగ్లక్ పాలనను అందించారని 2014 లో టీడీపీ ప్రారంభించిన అభివృద్ధి పనులను నిలిపేశారని మంత్రి నారాయణ అన్నారు. నెల్లూరు నగరంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి మాట్లాడారు. జగన్ ప్రభుత్వం నిలిపేసిన పనులన్నీ కూటమి ప్రభుత్వం మళ్లీ ప్రారంభించిందని స్పష్టం చేశారు. అమరావతి రాజధాని నిర్మాణం కోసం రైతులు 34 వేల ఎకరాల భూమి ఇచ్చారని మంత్రి తెలిపారు. ప్రస్తుతం రూ.64 వేల కోట్ల తో అభివృద్ధి పనులు చేపట్టామని చెప్పారు.

రాజధాని నిర్మాణం మరో మూడు సంవత్సరాల్లో పూర్తవుతుందని మంత్రి నారాయణ తెలిపారు. రాజధాని పరిసర ప్రాంతాల్లో భూముల విలువ పెరగాలంటే పరిశ్రమలు రావాలని వెల్లడించారు. రానున్న 50 సంవత్సరాలను దృష్టిలో ఉంచుకొని ఇంటర్ నేషనల్ ఎయిర్ పోర్టు, స్పోర్ట్ సిటీని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించారని పేర్కొన్నారు. ఇందుకు 8 వేల ఎకరాల భూమి అవసరం అవుతుందని.. రాజధాని నిర్మాణానికి మరికొంత భూమి అవసరం అవుతుందన్నారు. ల్యాండ్ అక్విజేషన్, ల్యాండ్ పూలింగ్ విషయంలో భూ యజమానులతో చర్చిస్తున్నామన్నారు

## కేసీఆర్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో కాళేశ్వరం దెబ్బతింది: ఉత్తమ్ కుమార్ రెడ్డి

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో నాసిరకం పనులు జరిగాయని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు ప్రమాదం పొంచి ఉందని, ఈ విషయాన్ని ఎన్డీఎస్ఏ నివేదిక స్పష్టంగా వెల్లడించిందని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ భారత్ సమ్మిట్‌లో మీడియాతో మాట్లాడుతూ, లక్షల కోట్ల రూపాయలు వృథా చేసే తప్పులు ఇతర దేశాలలో అయితే కఠినమైన శిక్షలు ఎదుర్కొంటారని ఆయన అన్నారు.

అయితే, కొన్ని బ్యారేజీలు నిరుపయోగంగా మారినా రాష్ట్రంలో ఈ సీజన్‌లో అత్యధికంగా పంటలు పండాయని, యాసంగి కాలంలో 127 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరిగిందని తెలిపారు.

ఒకే ఏడాదిన్నరలో ప్రాజెక్టులకు అనుమతులు: ఉత్తమ్ కుమార్ రెడ్డి

రాష్ట్ర ప్రాజెక్టులకు అనుమతుల విషయంలో గత ఏడాదిన్నరలో చేసిన ప్రయత్నాల వల్ల పెద్ద విజయాన్ని సాధించామని ఉత్తమ్ పేర్కొన్నారు. సీతారామసాగర్, సీతమ్మసాగర్ ప్రాజెక్టులకు కేంద్రం నుండి అనుమతులు లభించాయని, ఇది తెలంగాణ అభివృద్ధికి కీలకమైన ముందడుగు అని వివరించారు. గత పదేళ్లుగా సాధించలేని పనిని కాంగ్రెస్ ప్రభుత్వం తక్కువ సమయంలో సాధించిందని చెప్పారు. ఈ ప్రాజెక్టుల వల్ల ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని వివరించారు.

పోలవరం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ కారణంగా ఎదురయ్యే నష్టాన్ని ఎదుర్కొనేందుకు పరిహారం ఇవ్వాలని, రక్షణ గోడ నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు మంజూరు చేయాలని కోరారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్‌కు బ్రేక్

మొదటి పేజీ తరువాయి

టన్నెల్ ప్రధాన ద్వారం వద్ద ఉన్న రెస్క్యూ క్యాబిన్లను ఖాళీ చేశారు. సింగరేణి మైన్స్ రెస్క్యూ బృందం కూడా వెనక్కి మళ్లింది. ప్రస్తుతం టన్నెల్ పరిస్థితిని నిపుణుల ఉపసమితి పరిశీలించి, భవిష్యత్తులో తీసుకోవలసిన చర్యలపై నిర్ణయం తీసుకోనుంది.

శ్రీశైలం ఎడమ కాలువ సొరంగ మార్గంలో ఈ ప్రమాదం జరిగిన తరువాత, ఎన్డీఆర్ఎఫ్, ఆర్మీ, సింగరేణి రెస్క్యూ బృందాలు కలిసి సహాయక చర్యలు ముమ్మరంగా నిర్వహించాయి. కేరళ నుండి ప్రత్యేకంగా తెప్పించిన క్యాడవర్ డాగ్స్ సహాయంతో రెండు మృతదేహాలను గుర్తించారు.

ఈ ఏడాది ఫిబ్రవరి 22న టన్నెల్ నిర్మాణం సమయంలో అకస్మాత్తుగా నీరు మరియు బురద టన్నెల్‌లోకి ప్రవహించడం వల్ల ఎనిమిది మంది కార్మికులు చిక్కుకుపోయారు. ఇప్పటివరకు ఇద్దరి మృతదేహాలను మాత్రమే బయటకు తీశారు.

ప్రత్యేక అధికారి శివశంకర్ మాట్లాడుతూ, టన్నెల్‌లో నీటి ప్రవాహాన్ని నియంత్రించేందుకు భారీ మోటార్లతో డీ వాటరింగ్ చేసినట్లు తెలిపారు. వెంటిలేషన్ సదుపాయం ఎప్పటికప్పుడు నిర్వహించబడిందని, అవసరమైన వసతులు రెస్క్యూ బృందాలకు సమకూర్చినట్లు వివరించారు.

టన్నెల్ లోపల మట్టి తరలింపు, టీబీఎం భాగాలను బయటకు తీసుకురావడం వంటి ప్రక్రియలు కూడా క్రమం తప్పకుండా కొనసాగించారు. రెస్క్యూ చర్యల పురోగతిపై ప్రభుత్వానికి, ఉన్నతాధికారులకు తరచూ నివేదికలు అందించారని తెలిపారు.

విపత్తు నిర్వహణ ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ రఘునాథ్ గైక్వాడ్, ఇతర అధికారులు రెస్క్యూ బృందాలతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ సహాయక చర్యలను వేగవంతం చేసేందుకు మార్గదర్శకాలు ఇచ్చారు.

ప్రస్తుతం ప్రమాద ప్రాంతం నుండి 260 మీటర్ల వరకూ శిథిలాలను తొలగించినా, మిగిలిన ప్రమాదకర ప్రాంతం కారణంగా సహాయక చర్యలు నిలిచిపోయాయి. మిగిలిన ఆరుగురి మృతదేహాల విషయం ఇంకా తెలియని స్థితిలో ఉంది.

## ఉగ్రవాదుల ఏరివేతకు "ఆపరేషన్ క్లీన్-అప్"..

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత దేశవ్యాప్తంగా దుఃఖం, కోపం అలుముకున్నాయి. ఇదిలా ఉండగా.. ఉగ్రదాడుల్లో చురుకుగా పాల్గొంటున్న 14 మంది స్థానిక ఉగ్రవాదుల జాబితాను నిఘా సంస్థలు సిద్ధం చేశాయి. ఈ స్థానిక ఉగ్రవాదులు పాకిస్థాన్ ఉగ్రవాదులకు కీలక మద్దతుదారులుగా సంస్థలు పేర్కొంటున్నాయి. ఉగ్రవాదులకు మద్దతు, రవాణా సహాయం, ఉగ్రవాదులకు ఆశ్రయం, వనరులను సమకూరుస్తున్నారని తేల్చాయి. ఈ 14 మంది ఉగ్రవాదుల లిస్ట్‌ను జాతీయ మీడియా సంస్థ "ఆజ్ తక్" వెల్లడించింది. వారిని ఒక్కొక్కరిగా హతం చేయాలని భద్రతా దళాలు నిర్ణయించుకున్నాయి. వాళ్లను హతం చేయడానికి అన్నీ ప్లాన్స్ సిద్ధమయ్యాయి. ముందుగా.. ఈ ఉగ్రవాదులను ఒక్కొక్కరిగా భద్రతా దళాలు మట్టుబెడతాయి. వారి ఇళ్లను నేల మట్టం చేస్తారు. జమ్మూ కశ్మీర్‌లో ఆపరేషన్ క్లీన్–అప్ లో భాగంగా ఏ ఉగ్రవాది కూడా తప్పించుకోలేరని భద్రతా సంస్థలు స్పష్టం చేశాయి.

ఉగ్రవాదుల వివరాలు..

1) ఆదిల్ రెహమాన్..
ఆదిల్ రెహమాన్ లష్కరే తోయిబా కు సోపోర్ కమాండర్. అతను 2021 నుంచి ఉగ్రవాద కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొంటున్నాడు. వీడు సోపోర్‌లోని లష్కరే జిల్లా కమాండర్. దర్యాప్తు సంస్థలు వీడిపై నిఘా ఉంచాయి.

2) ఆసిఫ్ అహ్మద్ షేక్..
ఆసిఫ్ అహ్మద్ షేక్ జైష్–ఎ–మొహమ్మద్ (జెఎం) ఉగ్రవాది. అవంతిపుర జిల్లా కమాండర్. అతను 2022 నుంచి నిరంతరం ఉగ్రవాద కార్యకలాపాలలో పాల్గొంటున్నాడు.

3) ఎహ్సాన్ అహ్మద్ షేక్..
ఎహ్సాన్ అహ్మద్ షేక్ లష్కరే తోయిబా ఉగ్రవాది. వీడు పుల్వామా దాడిలో చురుకుగా పాల్గొన్నాడు. 2023 నుంచి నిరంతరం ఉగ్రవాద కార్యకలాపాల్లో పాల్గొంటున్నాడు. భద్రతా సంస్థలు వీడిని త్వరలోనే హతం చేస్తారు.

4) హరీష్ నజీర్..
హరీష్ నజీర్ పుల్వామాకు చెందిన ఉగ్రవాది. అతను లష్కరే తోయిబాలో చురుకైన ఉగ్రవాది.

5) ఆమిర్ నజీర్ వాని..
ఆమిర్ నజీర్ వాని పుల్వామా దాడిలో చురుకైన ఉగ్రవాది. జైషే మహ్మద్‌తో సంబంధం ఉంది.

6) యావర్ అహ్మద్ భట్..
యావర్ అహ్మద్ భట్ పుల్వామాలో వ్యూహకర్తగా పని చేశాడు. జెఇఎం ఉగ్రవాది.

7) ఆసిఫ్ అహ్మద్..
ఆసిఫ్ అహ్మద్ కాండే షోపియన్‌కు చెందిన ఉగ్రవాది. జూలై 2015లో ఉగ్రవాద సంస్థ హిజ్బుల్ ముజాహిదీన్‌లో చేరాడు. ప్రస్తుతం చురుకైన ఉగ్రవాదిగా పనిచేస్తున్నాడు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు సహాయం చేస్తున్నాడు.

8) నసీర్ అహ్మద్ వాని..
నసీర్ అహ్మద్ వాని షోపియన్‌లో చురుకైన ఉగ్రవాది. లష్కరే తోయిబాతో సంబంధం ఉంది. పాకిస్థాన్ ఉగ్రవాదులకు సహాయం చేస్తున్నాడు.

9) షాహిద్ అహ్మద్ కుటే..
షాహిద్ అహ్మద్ కుటే షోపియన్‌లో మాత్రమే చురుకుగా ఉంటాడు. లష్కరే, టీఆర్ఎఫ్‌లలో పెద్ద ఉగ్రవాది. 2023 నుంచి చురుకుగా ఉన్నాడు.

10) ఆమిర్ అహ్మద్ దార్..
ఆమిర్ అహ్మద్ దార్ స్థానిక ఉగ్రవాది. 2023 నుంచి షోపియన్‌లో చురుకుగా పని చేస్తున్నాడు. లష్కరే తోయిబా, టీఆర్ఎఫ్ సహకారంతో పనిచేస్తున్నాడు. విదేశీ ఉగ్రవాదులకు మద్దతుదారుడు.

11) అద్నాన్ సఫీ దార్..
అద్నాన్ సఫీ దార్ షోపియన్ జిల్లాకు చెందిన చురుకైన ఉగ్రవాది. 2024లో ఒక ఉగ్రవాద సంస్థలో చేరాడు. లష్కరే తోయిబా, టీఆర్ఎఫ్ లతో సంబంధాలు ఉన్నాయి. పాకిస్థాన్ హ్యాండ్లర్ సమాచారాన్ని ఉగ్రవాదులకు అందజేస్తాడు.

12) జుబైర్ అహ్మద్ వాని..
జుబైర్ అహ్మద్ వాని అనంత్‌నాగ్‌లోని హిజ్బుల్ ముజాహిదీన్‌కు ఆపరేషనల్ కమాండర్. చురుకైన ఏం ఉగ్రవాది. ఉగ్రవాదులకు సహాయకుడిగా విస్తృతంగా పనిచేస్తాడు. భద్రతా దళాలపై జరిగిన దాడుల్లో వీడి పేరు చాలాసార్లు ప్రస్తావనకు వచ్చింది. ఈ ఉగ్రవాది 2018 నుంచి చురుకుగా ఉన్నాడు.

## రక్షణ,భద్రత దళాల కార్యకలాపాల లైవ్ ప్రసారం చేయొద్దు

### అన్ని మీడియా ఛానెళ్లకు కేంద్రం హెచ్చరిక..

అన్ని మీడియా ఛానెళ్లకు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. జాతీయ భద్రత దృష్ట్యా రక్షణ,మ భద్రతా దళాల కదిలికలకు సంబంధించిన ఎటువంటి లైవ్ ప్రసారం చేయకూడదని తెలిపింది. వార్తా సంస్థలు, డిజిటల్ ప్లాట్ ఫాంలు, టీవీ నెట్ వర్క్ లు, సోషల్ మీడియా వినియోగదారులు అందరికి ఈ హెచ్చరికలు వర్తిస్తాయని తెలిపింది.

రక్షణ, భద్రతా దళాల సమాచారం బహిర్గతం అయితే ప్రత్యర్థులకు సాయపడుతుంది.. భద్రతా సిబ్బందికి హాని కలిగేఅవకాశం ఉందని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. కార్గిల్ యుద్ధం, 26/11, కాందహార్ హైజాక్ వంటి గత సంఘటనలు ప్రసారం చేయడం ద్వారా చాలా నష్టం జరిగింది. కాబట్టి అన్ని మీడియా ఛానెళ్లు మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలు పాటించాలని కోరింది. కేబుల్ టెలివిజన్ నెట్‌వర్క్‌ల (సవరణ) రూల్స్, 2021లోని రూల్ 6(1)(పి)కి కట్టుబడి ఉండాలని సమాచార ,ప్రసార మంత్రిత్వ శాఖ ఇప్పటికే అన్ని టీవీ ఛానెళ్లకు సూచనలు జారీ చేసింది. ఉల్లంఘిస్తే చర్యలు చేపడతామని హెచ్చరించింది.

జాతీయ భద్రత దృష్ట్యా భద్రతా బలగాలు చేస్తున్న ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ ,కదలికలను ప్రత్యక్ష ప్రసారం చేయవద్దని, ఆపరేషన్ ముగిసే వరకు మీడియా కవరేజీని ప్రభుత్వంచే నియమించబడిన అధికారి ఇచ్చిన సమాచారం మాత్రమే ప్రసారం చేయాలని కోరింది.

## కేసీఆర్ సభపై ప్రజలకన్నా కాంగ్రెస్ నేతలకు ఎక్కువ ఆసక్తి: హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి

హరీష్ రావు మాట్లాడుతూ, వరంగల్‌లో ఇప్పటివరకు జరిగిన సభలతో పోల్చితే ఇది అతిపెద్ద సభగా నిలవనుందని తెలిపారు. ఇప్పటికే సభ ఏర్పాట్లు పూర్తయ్యాయని, జనం భారీగా తరలి వస్తున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడటానికి, అభివృద్ధి సాధించడానికి బీఆర్ఎస్ పాత్ర ముఖ్యమైందని గుర్తుచేశారు.

కాంగ్రెస్ పార్టీపై హరీష్ రావు విమర్శలు గుప్పించారు. అధికారంలోకి వచ్చాక ఒక కొత్త పథకాన్ని కూడా తీసుకురాలేదని, మునుపటి పథకాలను కూడా కొనసాగించలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పాలన శ్రుతి లేని వాయిద్యంలా మారిందని, వారి వల్ల రాష్ట్ర ఆదాయం కూడా తగ్గిపోయిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక రైతులను మోసం చేశారని దుయ్యబట్టారు.

పంటల దెబ్బకు కారణం నీటి లేమి కాదని, పాలనా వైఫల్యమే అని హరీష్ రావు అన్నారు. మోటర్లను నడిపించకపోవడం వల్ల పంటలు ఎండిపోయాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు.

తదుపరి కేసీఆర్ సభపై ప్రజలకంటే కాంగ్రెస్ నాయకులకే ఎక్కువ ఆసక్తి ఉందంటూ హరీష్ రావు సెటైర్ వేశారు. "కేసీఆర్ ఏమి మాట్లాడతారో తెలుసుకోవాలన్న ఉత్కంఠ కాంగ్రెస్ నేతల్లో ఎక్కువగా కనిపిస్తోంది" అని వ్యాఖ్యానించారు.

## బీఆర్ఎస్ @25 గులాబీ పండుగకు రెడీ

మొదటి పేజీ తరువాయి

సభ నిర్వహణలో భాగంగా:

300 ఎకరాల విస్తీర్ణంలో ప్రధాన వేదిక
900 ఎకరాల్లో సభ స్థలం
800 ఎకరాల్లో పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేశారు.
మహిళల కోసం ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు.
ప్రజలకు చల్లదనం కోసం కూలర్లు, తాగునీటి ప్యాకెట్లు, మజ్జిగ ప్యాకెట్లు అందుబాటులో ఉంచారు.
2,000 మంది వలంటీర్లు సభ నిర్వహణకు నియమించబడ్డారు.
ట్రాఫిక్ జామ్‌లు జరగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.
1,200 టాయిలెట్లు, 1,200 వైద్య శిబిరాలు ఏర్పాటయ్యాయి.
23 చిన్న ఎల్సీడీలు, రెండు భారీ ఎల్సీడీ తెరలు, రెండు సెంటర్ లైటింగ్లు ఏర్పాటు చేశారు.

కేటీఆర్ పర్యవేక్షణ

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు స్వయంగా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. రెండు రోజుల క్రితం వరంగల్ వెళ్లి ఏర్పాట్లను సమీక్షించి, అవసరమైన మార్పులు సూచించారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కూడా వేదికను సందర్శించి ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు.

గులాబీ దండు శోభ

పల్లెపల్లె నుంచి కార్యకర్తలు పాదయాత్రలుగా, ఎడ్లబండ్లతో ఎల్కతుర్తి సభాస్థలానికి చేరుకుంటున్నారు. సూర్యాపేట, సిద్దిపేట, ఖమ్మం, కరీంనగర్, వరంగల్ జిల్లాల నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు సభలో పాల్గొనడానికి తరలివస్తున్నారు. వీరి కోసం ప్రత్యేక ఆతిథ్య ఏర్పాట్లు పూర్తయ్యాయి.

## ప్రగతిపథంలో తెలంగాణ: ప్రజా ప్రభుత్వ సంకల్పం

మొదటి పేజీ తరువాయి

యువతకు నైపుణ్యాభివృద్ధి కోసం "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ" స్థాపించడంతో పాటు, ప్రభుత్వ ఏర్పాటులో తొలి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగాల భర్తీ చేసిన విషయాన్ని హైలైట్ చేశారు. "రాజీవ్ యువ వికాసం" పథకంతో మరో 5 లక్షల యువతకు ఉపాధి అవకాశాలు కల్పించనున్నారు.

ప్రపంచ పెట్టుబడి సమ్మిట్ల ద్వారా రాష్ట్రానికి రూ.2.5 లక్షల కోట్ల పెట్టుబడులు సమకూర్చారని, తద్వారా ప్రైవేట్ రంగంలో ఉద్యోగ అవకాశాలు పెరిగాయని వివరించారు. మహిళలకు ఉచిత రవాణా, గృహాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం ద్వారా మహిళలకు సోలార్ ప్లాంట్లు, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, షాపులు వంటి ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నామని వివరించారు. విద్య, ఆరోగ్యం రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ "రాజీవ్ ఆరోగ్యశ్రీ" పథకంలో చికిత్స ఖర్చును రూ.10 లక్షల వరకు పెంచినట్లు తెలిపారు.

హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా తీర్చిదిద్దేందుకు మూసీ నది పునరుజ్జీవం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, రీజినల్ రింగ్ రోడ్, మెట్రో విస్తరణ వంటి మెగా ప్రాజెక్టులు ప్రారంభించామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఓబీసీ జనగణన పూర్తి చేసిన రాష్ట్రంగా, ఎస్సీ ఉప కులాల వర్గీకరణను చేపట్టిన రాష్ట్రంగా తెలంగాణను గుర్తింపుచేశారు.

ప్రజల సమస్యలను నేరుగా విని పరిష్కరించే ప్రజావాణి కార్యక్రమం, గిగ్ వర్కర్ల సంక్షేమానికి రూపొందిస్తున్న కొత్త విధానాన్ని కూడా ముఖ్యమంత్రి వివరించారు. చివరగా, రెండు రోజుల చర్చల ఫలితంగా "హైదరాబాద్ తీర్మానం" పేరుతో 44 కీలక అంశాలను ప్రకటించారు.

## పాక్ వెన్నులో వణుకుపుట్టేలా చర్యలుంటాయ్ - బండి సంజయ్



ఉగ్రవాదానికి సంబంధించిన పెహల్‌గాం ఘటనను 'రాక్షసత్వానికి పరాకాష్ట'గా అభివర్ణించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, తుపాకీ పట్టినవాడు చివరకు ఆ తుపాకీకే బలికానివ్వాల్సిందేనని అన్నారు. ఉగ్రవాదానికి చివరిరోజులు దగ్గరపడ్డాయని, పాకిస్థాన్‌పై వణుకు పుట్టించే చర్యలు మోడీ ప్రభుత్వం చేపట్టబోతోందని ఆయన పేర్కొన్నారు.

హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన 'రోజ్ గార్ మేళా' కార్యక్రమంలో బండి సంజయ్ మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇచ్చిన మాట ప్రకారం 10 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ జరిపిన ఘనత పొందారు. ఇప్పటివరకు 14 రోజ్ గార్ మేళాల ద్వారా 9.25 లక్షల ఉద్యోగాలు భర్తీ చేశారు.

తాజాగా 15వ రోజ్ గార్ మేళా సందర్భంగా దేశవ్యాప్తంగా 51,000 మందికి నియామక పత్రాలు పంపిణీ చేస్తున్నారు.

తెలంగాణలో హైదరాబాద్, సికింద్రాబాద్ కేంద్రాల ద్వారా సుమారు 700 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందించారు.ఏ శాఖలో ఖాళీలు ఉన్నా వేగంగా భర్తీ చేస్తూ, అవినీతి లేకుండా నియామకాలు జరుపుతున్నది మోడీ ప్రభుత్వం మాత్రమేనని వివరించారు.

బండి సంజయ్ మాట్లాడుతూ దేశంలో ఉద్యోగావకాశాల సృష్టికి మోడీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోంది. 'స్టార్టప్ ఇండియా', 'స్టాండప్ ఇండియా', 'మేక్ ఇన్ ఇండియా' వంటి పథకాలతో యువతలో స్వయం ఉపాధిని పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.కరోనా సమయంలో ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు కుదేలైనప్పటికీ, మోడీ సారథ్యంలోని భారత్ ఆర్థికంగా నిలబడగలిగిందని చెప్పారు.'జన ధన్ యోజన' ద్వారా బ్యాంకింగ్ సేవలను దేశవ్యాప్తంగా ప్రజలకు చేరువ చేశారని గుర్తు చేశారు.

తెలంగాణ విషయానికి వస్తే:


గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగ భర్తీలో పలు లోపాలు చోటుచేసుకున్నాయని, పేపర్ లీకేజీలు, కాలయాపనతో నిరుద్యోగులు నష్టపోయారని విమర్శించారు.

నేటి కేంద్ర ప్రభుత్వం అవినీతి లేని నియామకాలతో ముందుకు సాగుతుందన్నారు.

# నరదిష్టి ఉంది పూజ చేయాలి అని 19వేలు కావాలి అని డిమాండ్

**11వేలకు ఒప్పందం... 2300రూ ఫోన్ పే ద్వారా చెల్లిన బాధితుడు**

మోత్కూర్ ,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని పనకబండ గ్రామం లో స్టేషన్ ఘనపూర్ గ్రామానికి చెందిన ముగ్గురు వ్యక్తులు ఆంజనేయ స్వామి మాల లో తిరుగుతూ అన్న ప్రసాదం చేస్తున్నామని తమ వంతుగా సహాయంగా ఇవ్వాలని. గ్రామంలోని ఇంటింటికి తిరుగుతూ డబ్బులు వసూలు చేశారు అదే గ్రామానికి చెందిన సతీష్ అనే వ్యక్తి కిరాణా షాపు దగ్గరికి వెళ్లి మీకు నరదిష్టి ఎక్కువ ఉందని పూజ చేసుకోవాలని. కన్నె స్వామిలతో పూజలు చేస్తే పిల్లలు కూడా పుడతారని మాయమాటలు చెప్పి. 19 వేలు డిమాండ్ చేయగా. అంతా ఇచ్చుకోలేమని 11000 రూపాయలకు బేరం కుదుర్చుకుని. పూజా నిర్వహించి. మరుసటి రోజు ప్రత్యేక పూజలు చేయాలని శుక్రవారం బాధితుడు సతీష్ కి చెప్పారు. శనివారం ఉదయం మరోసారి తన ఇద్దరి తమ్ముళ్లయిన కళ్లెం జీవన్ లాల్. కళ్లెం కృష్ణ లతో కలిసి స్వాముల వేషాలతో కళ్లెం విజయ్ పనకబండ గ్రామానికి చేరుకున్నాడు. కానీ ఈసారి గ్రామస్తులు అప్రమత్తమై వారి అనుమాన స్పందన ప్రవర్తనను గమనించి. ప్రశ్నించగా. సరైన సమాధానం ఇవ్వకపోవడంతో. గ్రామస్తులు నిలదీయగా. ఎవరి దగ్గర నుండి ఎంత వసూలు చేశారని నిలదీయడంతో. సతీష్ దగ్గర నుండి 700ఫోన్ పే ద్వారా 1500 స్వయంగా. వసూలు చేశామని ఈ గ్రామంలో పలుచోట్ల కానుకల పేరుతో 500.1000 రూపాయలు చొప్పున వసూళ్లకు పాల్పడినట్లు స్వయంగా స్వాములు ఒప్పుకున్నారు. దొంగ స్వాములను పట్టుకొని దేహశుద్ధి చేసి గ్రామపంచాయతీ కార్యాలయంలో బంధించారు. గ్రామస్తులు ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని ముగ్గురు దొంగ స్వాములను తమ అదుపులోకి తీసుకున్నారు. బాధితులు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేయగా పోలీస్ కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించారు.



# ఇందిరమ్మ ఇండ్ల అర్హులకు ఇవ్వాలి

**కాంగ్రెస్ కండువాలు వేసుకున్న నాయకులకే ఇండ్లు ఇండ్లు లేనోళ్లకిస్తరా.. ఇష్టమొచ్చినోళ్లకిస్తరా...?**



మోత్కూర్ ,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):ఇందిరమ్మ ఇండ్ల అర్హులకు ఇవ్వాలి పేదలను విస్మరిస్తే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుధే మధుసూదన్ యాదవ్ హెచ్చరించారు .శనివారం అయిన మోత్కూరులో విలేకరులతో మాట్లాడారు. రాజకీయ నాయకుల చెప్పు చేతుల్లో ఇందిరమ్మల కమిటీ పేరు మీద లబ్ధిదారులను గుర్తిస్తూ నిజమైన పేదలకు ఇండ్లు దక్కకుండా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇండ్లు లేనోళ్లకిస్తరా.. ఇష్టమొచ్చినోళ్లకిస్తరా? ప్రభుత్వం ఒక వైపు గుడిసె లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామని ,రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ గూడు లేని పేదలకు ఇల్లు మంజూరు చేయకుండా కుట్రలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. నిలువ నీడలేని నిరుపేద లబ్ధిదారులకు ఇండ్ల మంజూరు జాబితాలో చోటు కల్పించకుండా కాంగ్రెస్ కండువాలు వేసుకున్న నాయకులకే ఇండ్లు మంజూరు చేస్తే బిజెపి మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను ఉధృతంగా చేపడతామని ఆయన హెచ్చరించారు

# ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న సెల్ టవర్ యాజమాన్యం

**మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో గల పెద్ద చెరువు బఫర్ జోన్ లో నిర్మిస్తున్నటువంటి సెల్ టవర్ నిర్మాణ పనులు ఆపేయాలి**


**చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు**



మోత్కూర్ ,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో గల పెద్ద చెరువు బఫర్ జోన్ లో నిర్మిస్తున్న సెల్ టవర్ నిర్మాణ పనులు నిలిపివేయాలని కోరుతూ జిల్లా పరిపాలన అధికారి జగన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇట్టి స్థలం బఫర్ జోన్ లో ఉన్నదని రెవిన్యూ శాఖ వారు సర్వే చేసి నిర్మాణ పనులు ఆపేయాలని ఆర్డర్లు ఇవ్వడం జరిగిందని అదేవిధంగా మున్సిపల్ ఆఫీసు నుండి కూడా ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని మున్సిపల్ కమిషనర్ గారు ధ్రువీకరించడం జరిగిందన్నారు . సెల్ టవర్ నిర్మాణానికి ట్రాన్స్కో శాఖ ఇరిగేషన్ శాఖ మున్సిపల్ శాఖ వారు వ్యతిరేకిస్తున్నారని వారన్నారు .ఇన్ని రకాల అనుమతులు లేకుండానే పనులు ఎవరి ప్రోత్బలం తోటి చేస్తున్నారో అధికారులు సమాధానం చెప్పాలన్నారు. ఈ సెల్ టవర్ నిర్మాణం నిలిపి వేయకపోతే హైడ్రా కమిషనర్ రంగనాథ్ గారికి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తెలియజేస్తామని అన్నారు. సెల్ టవర్ నిర్మాణాన్ని ఆపి వేయకపోతే ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తావని హెచ్చరించారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండు వెంకట్ నర్సు, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్ బర్రు అనిల్ జగన్ తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ ప్రథమ సంవత్సర అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**టిజిఎస్ డబ్ల్యూఆర్ఎస్ డిసిఓ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు**



ములుగు ,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):ఐఐటి ,నీట్ ,ఇంజనీరింగ్ సీట్లను సాధించడంలో రాష్ట్రంలో ఉన్న కార్పొరేట్ కళాశాలలకు దీటుగా నడుస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఉన్న ఏడు ప్రీమియర్ సిఓఈ కళాశాలలో 31 సిఓఈ కళాశాలలో 21 నాన్ సీఓఈ కళాశాలలో ఎంపీసీ బైపీసీ సీఈసీ ఎంఈసిహెచ్ మరియు ఒకేషనల్ కోర్సుల్లో గల సీట్లను భర్తీ చేయుటకు గాను ఆన్లైన్ పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలని టిజిఎస్ డబ్ల్యు ఆర్ఎస్ డిసిఓ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు . ప్రతి సెక్షన్లో 40 సీట్లు అందుబాటులో ఉంటాయని. ఎస్సీకి 30 సీట్లు., ఎస్టీకి రెండు సీట్లు, బీసీకి ఐదు సీట్లు , మైనారిటీకి ఒక సీటు, ఓసి కి రెండు సీట్లు కేటాయించబడునని తెలిపారు. విద్యార్థులకు పదవ తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా ప్రీమియర్ సి ఓ ఈ, సి ఓ ఈ, ఎన్ ఐ ఎన్ సి ఓ ఈ కళాశాలలకు సీట్లు కేటాయించబడతాయన్నారు . పి హెచ్ సి ( అంగవైకల్యం) ఆర్ఫాన్ ( అనాధ )విద్యార్థులకు కూడా మూడు శాతం సీట్లు కేటాయించబడినాయని తెలిపారు. రూపాయలు 200 రుసుమును చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని పేద, దళిత , గిరిజన , వెనుకబడిన కుటుంబాల విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోగలన్నారు. ఆన్లైన్లో దరఖాస్తులు పంపడానికి చివరి తేదీ 15.. 5 . 2025 అని గమనించగలరని తెలిపారు . ములుగు జిల్లాలో బాలురకు జాకారం , ఏటూరునాగారం కళాశాలలు బాలికలకు ములుగు కళాశాల అందుబాటులో ఉన్నాయని ములుగు డిసిఓ టిజిఎస్ డబ్ల్యూఆర్ఎస్ ప్రిన్సిపాల్ డా.ఏ. వెంకటేశ్వర్లు తెలిపారు.

# ఉగ్రవాదుల దాడి అత్యంత హేయనీయం



మోత్కూర్ ,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):జమ్మూ కాశ్మీర్ లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడి అత్యంత హేయనీయమని ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మొగుళ్ళపల్లి సోమయ్య అన్నారు. శనివారం సాయంత్రం పెహల్గాం ఉగ్రవాదుల దాడిలో మృతి చెందిన వారి ఆత్మ శాంతి కోసం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో క్రోవత్తుల తో స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుంచి, పాత బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు బుక్క విశ్వనాథం రమేష్ బండారు ప్రసాద్ గుజ్జ సోమ నరసయ్య గౌరు శ్రీనివాస్ అనంతుల వెంకటేశ్వర్లు మురారిశెట్టి శ్రీధర్ అనంతుల అశోక్ గందే రంగయ్య వీరవెల్లి ప్రవీణ్ కుమార్ మురారి శెట్టి అనిల్ సోమ మనీ సోమ హరికృష్ణ బుక్క కమలాకర్ గౌరు అరుణ్ గుండా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికన్నలు కదాలాలి... బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

రామగుండం ,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ తోలి సిఎం కేసీఆర్ అనాడు సాగించిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో సింగరేణి కార్మికులదే ప్రధాన భూమిక... 10 ఏళ్ల కేసీఆర్ పాలనలో కార్మికన్నలను కడుపులో పెట్టుకుని కాపాడారు... కారుణ్య నియామకాలు ఇచ్చి కార్మికన్నలు వారసుల జీవితాల్లో వెలుగులు నింపారని 27 వ తేదిన వరంగల్ జిల్లా ఎల్కతుర్తి లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు సింగరేణి కార్మికన్నలు పాల్గొని కేసీఆర్ కు మద్దతుగా నిలువాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం ఆర్జీ వన్ పరిధిలోని 11ఏ గని వద్ద కార్మికులతో ఆయన మాట్లాడారు... తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ కు మద్దతూగా సింగరేణి కార్మికులు చేపట్టిన సకల జనుల సమ్మె చరిత్ర లో నిలిచిపోతుందన్నారు. నాడు జాతీయ పార్టీ లు పోగోట్టిన వారసత్వ ఉద్యోగాలను కేసీఆర్ కారుణ్యనియామాకాల ద్వారా తిరిగి సింగరేణి సంస్థ లో ఉద్యోగాలు కల్పించారని గుర్తు చేశారు. 25 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ అనేక విషయాలు మాట్లాడానున్నరన్నారు. తాము ఎమ్మెల్యే 5 సంవత్సరాల కాలంగా సింగరేణి కార్మికులకు అండగా నిలిచామని వారికి ఏ కష్టం వచ్చిన టిబిజికెఎస్ బిఆర్ ఎస్ పార్టీ మద్దతుగా ఉన్నామని చెప్పారు. కనివిని ఎరుగని రీతిలో పండగ వాతావరణం లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కార్మకులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో టి.బి.జి.కె.ఎస్ నాయకులు మాదాసు రామమూర్తి,నూనే



కోమురయ్య, వడ్డెపల్లి శంకర్ పర్లపల్లి రవి బి.ఆర్.ఎస్ నాయకులు కౌశిక హరి గోపు అయులయ్య యాదవ్ నారాయణదాసు మారుతి జోసెఫ్ ఆవునూరి వెంకటేష్ రామరాజు తదితరులు పాల్గొన్నారు

# రేపటిలోగా వెళ్లిపోండి.. హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు నోటీసులు

హైదరాబాద్,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):కేంద్ర హోంశాఖ ఆదేశాలతో పలు రాష్ట్రాల్లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. వివిధ రాష్ట్రాల్లో ఉంటున్న పాకిస్థానీయులను గుర్తిస్తున్నారు. హైదరాబాద్‌లో ఉంటున్న నలుగురు పాక్ పౌరులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. వీరు షార్ట్ టర్మ్ వీసాలతో ఉంటున్నట్లు గుర్తించారు. రేపటిలోగా హైదరాబాద్ విడిచి వెళ్లాలని ఆదేశించారు. హైదరాబాద్‌లో మొత్తం 213 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు గుర్తించారు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. ఆ ఫీజులు తగ్గింపు.. సెప్టెంబర్ నుంచి అమల్లోకి..!



క్రాంతి న్యూస్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. బార్ల లైసెన్సు ఫీజు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఛార్జీలను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. బార్ల లైసెన్స్ ఫీజును ఏడాదికి ఐదు లక్షల రూపాయలుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే త్రీస్టార్ హోటల్స్ అంతకంటే పైస్థాయి హోటల్స్ రిజిస్ట్రేషన్ ఛార్జీలను కూడా భారీగా తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ హోటల్స్ రిజిస్ట్రేషన్ ఛార్జీలు గతంలో రూ.66 లక్షలుగా ఉండగా.. ఈ రిజిస్ట్రేషన్ ఫీజులను రూ.25 లక్షలకు తగ్గించింది. అలాగే నాన్ రిఫండబుల్ ఛార్జీని కూడా రూ.20 లక్షలుగా నిర్ణయించింది.

బార్ల లైసెన్స్ ఫీజులు, హోటల్స్ రిజిస్ట్రేషన్ ఛార్జీలను, రీఫండబుల్ ఛార్జీలను తగ్గించాలని ఏపీ హోటల్స్ అసోసియేషన్ ఇటీవల విజ్ఞప్తి చేసింది. అలాగే ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేసింది. ఈ నేపథ్యంలో ఏపీలో బార్ల లైసెన్స్ ఫీజులు, నాన్ రిఫండబుల్ ఛార్జీలను తగ్గిస్తూ ఆంధ్రప్రదేశ్ ఎక్సైజ్ శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనా ఉత్తర్వులు జారీ చేశారు. ఈ తగ్గింపు నిర్ణయం సెప్టెంబరు 1 నుంచి అమల్లోకి రానుంది. మరోవైపు బార్ల లైసెన్స్ ఫీజుల తగ్గింపుపై ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. ఆ నిర్ణయం ప్రకారం సెప్టెంబర్ ఒకటి నుంచి లైసెన్స్ ఫీజులు తగ్గనున్నాయి.

మరోవైపు ఆంధ్రప్రదేశ్‌లో బార్ల లైసెన్స్ ఫీజులు జనాభా, బార్ రకాన్ని అనుసరించి మారుతాయి. 2022-25 బార్ పాలసీ ప్రకారం జనాభా ఆధారంగా బార్లకు లైసెన్స్ ఫీజులను నిర్ణయించారు. ప్రస్తుతం 50,000 జనాభా వరకు ఉన్న ప్రాంతాల్లో బార్ల లైసెన్స్ ఫీజులను ఏడాదికి ఐదు లక్షలుగా నిర్ణయించారు, నాన్ రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఫీజును 15 లక్షలుగా నిర్ణయించారు. 50,000 నుంచి ఐదు లక్షల జనాభా ఉన్న ప్రాంతాల్లో బార్ల లైసెన్స్ ఫీజు రూ. 5 లక్షలుగా ఉంది. నాన్-రిఫండబుల్ రిజిస్ట్రేషన్ ఫీజు 35 లక్షలుగా ఉంది. అలాగే త్రీస్టార్ హోటల్స్, మైక్రోబ్రూవరీలకు రిజిస్ట్రేషన్ ఫీజు ఏడాదికి రూ.66 లక్షలుగా ఉంది. ప్రస్తుతం దీనిని రూ. 25 లక్షలకు తగ్గించారు.

మరోవైపు జనాభా ఆధారంగా అప్లికేషన్ ఫీజులను ఐదు లక్షల నుంచి 10 లక్షల వరకూ వసూలు చేస్తారు. లైసెన్స్ వ్యవధి మూడేళ్లు ఉంటుంది. మన రాష్ట్రంలో 840 బార్లు ఉన్నట్లు లెక్కలు చెప్తున్నాయి. దరఖాస్తుల ఆధారంగా బార్ల లైసెన్సులు జారీ చేస్తారు. అయితే పర్యాటకం, ఆతిథ్య రంగాలను ప్రోత్సహించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బార్ల లైసెన్స్ ఫీజులను తగ్గిస్తూ నిర్ణయం తీసుకుంది.

# మోదీ పర్యటనకు ముందు ఏపీకి కేంద్రం శుభవార్త.. భారీగా నిధులు విడుదల..



క్రాంతి న్యూస్ :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం శుభవార్త వినిపించింది. ఏపీకి కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్రం విడుదల చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం రెండో విడత నిధులు రూ.1121.20 కోట్లను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. కేంద్రం విడుదల చేసిన నిధులలో గ్రామ పంచాయతీలకు 70 శాతం, మండల పరిషత్‌లకు 20 శాతం నిధులు కేటాయిస్తారు. అలాగే జిల్లా పరిషత్‌లకు 10 శాతం నిధులు కేటాయించనున్నారు. ఆయా గ్రామ పంచాయతీలలో బ్యాంక్ అకౌంట్లలో జనాభా ప్రాతిపదికన ఈ నిధులను ఆర్థిక శాఖ అనుమతితో పంచాయతీ రాజ్ శాఖ జమ చేయనుంది. రెండు. మూడు రోజుల్లో ఈ ప్రక్రియ పూర్తయ్యే అవకాశం ఉంది.

రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్ కింద ఆర్థిక సంఘం రాష్ట్రాలకు ఈ నిధులను కేటాయిస్తుంది. టైడ్, అన్ టైడ్ గ్రాంట్ల రూపంలో ఈ నిధులు విడుదల చేస్తారు. అన్‌టైడ్ గ్రాంట్లను జీతాలు మినహా మిగతా అభివృద్ధి కార్యక్రమాలకు స్థానిక సంస్థలు వాడుకోవచ్చు. టైడ్ గ్రాంట్లను పారిశుద్ధ్యం, నీటి నిర్వహణ, ఓడీఎఫ్ పనులు, వర్షపు నీటి పునర్వియోగం, వాటర్ రీసైక్లింగ్ వంటి పనులకు ఉపయోగించవచ్చు. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనంకు ఈ నిధులను వినియోగిస్తుంటారు. ఇప్పటికే తొలి విడత నిధులను విడుదల చేయగా.. తాజాగా రెండో విడత నిధులను కేంద్రం విడుదల చేసింది.

మరోవైపు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఢిల్లీ పర్యటన తర్వాత రోజునే ఈ నిధులను కేంద్రం విడుదల చేయడం విశేషం. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన చంద్రబాబు.. ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ అయ్యారు. అమరావతి పునఃప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. అలాగే రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. అంతకు రెండు రోజుల ముందు కూడా చంద్రబాబు ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. పుట్టినరోజు సందర్భంగా విదేశీ పర్యటనకు వెళ్లిన చంద్రబాబు.. అక్కడి నుంచి భారతదేశానికి రాగానే పలువురు కేంద్ర మంత్రులను కలిశారు. అమిత్ షా, సీఆర్ పాటిల్ సహా పలువురు మంత్రులతో సమావేశమై ఏపీకి రావాల్సిన నిధులు, పెండింగ్ అంశాలపై చర్చించారు. ఈ క్రమంలోనే ఏపీకి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయి.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపుతాం : చంద్రబాబు

ఎచ్చెర్ల,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ఎన్డీయే ప్రభుత్వం వెన్నంటే ఉంటుందని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. వారి జీవనప్రమాణాలను మెరుగుపర్చేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా.. వారి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. 'మత్స్యకారుల సేవలో' పేరుతో మత్స్యకారులకు ఆర్థిక సాయం పథకానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు వేట విరామ సమయానికి సంబంధించి భృతి కింద ఒక్కో కుటుంబానికి ఇచ్చే మొత్తాన్ని రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచిన సంగతి తెలిసిందే. మొత్తం రూ.259 కోట్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా ఎచ్చర్ల నియోజకవర్గం బుడగట్లపాలెంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు." హైదరాబాద్ వెళ్లినా.. ఢిల్లీ



వెళ్లినా శ్రీకాకుళం కాలనీ ఉంటుంది. ఆర్మీలో ఎక్కువ పని చేసేవారు ఇక్కడి వారే. 26 జిల్లాల్లో తక్కువ తలసరి ఆదాయం శ్రీకాకుళం జిల్లాదే. ఈ జిల్లాలో తెలివితేటలు, నాయకత్వానికి కొదవలేదు. స్థానికుల సమస్యలు, పేదల కష్టాలు చూశాను. నేనూ బటన్ నొక్కవచ్చు.. కానీ, మీ కష్టాలు తెలుసుకునేందుకే వచ్చా. ప్రభుత్వం బాధ్యతగా ఉండాలి. ప్రజల ఆదాయం పెంచాలి. ప్రజల జీవనప్రమాణాలను మెరుగుపరచాలి. వెనుకబడిన వర్గాల కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతాం. గత ప్రభుత్వ హయాంలో రూ.10లక్షల కోట్లు అప్పులు చేశారు. వాటితో ఏం చేశారో లెక్కలు కూడా లేవు. గతంలో ఎర్రన్నాయుడు ఉద్దానం ప్రాంతానికి నీళ్లు సాధించారు. ఎంపీ రామ్మోహన్ ఆధ్వర్యంలో ఇప్పుడు భోగాపురం విమానాశ్రయం పూర్తికాబోతోంది. దేశంలో ఉత్పత్తయ్యే మత్స్య సంపదలో 29శాతం ఏపీ నుంచే ఉంటుంది. మత్స్య ఉత్పత్తుల ద్వారా 16.50 లక్షల మందికి ఉపాధి లభిస్తోంది. మత్స్యకారుల పిల్లల్ని బాగా చదివించే బాధ్యత తీసుకుంటాం. ఇప్పటికే 6 రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశాం. ఎచ్చర్లలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తాం. స్థానిక ఉద్యోగాలు ఈ ప్రాంత వాసులకే వచ్చేలా చర్యలు తీసుకుంటాం" అని చంద్రబాబు అన్నారు.

# ఆ విషయంలో చంద్రబాబు హీరో కాదు.. విలన్ క్యారెక్టర్..

## మాజీమంత్రి అంబటి సంచలన విమర్శలు




క్రాంతి న్యూస్ : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హీరో కాదు.. విలన్ క్యారెక్టర్ అని, ఐటీడీపీతో నీచమైన పనులు చేయిస్తున్నాడని మాజీమంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు విమర్శించారు. వైఎస్ఆర్సీపీ కార్యాలయం లో మీడియాతో మాట్లాడిన అంబటి.. టీడీపీ సోషల్ మీడియా పోస్టులపై విరుచుకుపడ్డారు. ఈ సందర్భంగా ఆయన.. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని, జగన్ మోహన్ రెడ్డి ని దూషించాలని ప్రోత్సహించింది చంద్రబాబేనని, అలా దూషించేవాళ్ల వీడియోల్లో ఎవరికి ఎక్కువ వ్యూస్ వస్తాయో వారికి గూగుల్ పే ద్వారా డబ్బులు ఇస్తానని కూడా చంద్రబాబు స్వయంగా చెప్పాడని ఆరోపించారు.

రాజకీయంగా నాయకులు మాట్లాడటం లేదని, ప్రభుత్వాన్ని విమర్శిస్తే టీవీ ఛానెల్స్ వాళ్లు సమాధానం ఇచ్చే దౌర్భాగ్య స్థితి వచ్చిందని అన్నారు. ఐటీడీపీ దుర్మార్గాలను, భాషను కంట్రోల్ చేసుకోకపోతే ఇంతకంటే ఘోరమైన పరిస్థితిని అనుభవిస్తారని హెచ్చరించారు. చంద్రబాబు నీచమైన పనులు చేస్తున్నాడని, వందల మందితో ఐటీడీపీ పేరుతో అసభ్యమైన పోస్టులు పెట్టిస్తున్నాడని మండిపడ్డారు. అంతేగాక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఎవరు బాగా తిడితే వాళ్లను పోషిస్తాము అంటున్నాడని, జగన్ వ్యక్తిత్వ హననం చేస్తూ పోస్టులు పెట్టమని చంద్రబాబు, లోకేష్ డబ్బులిచ్చి ఎంతో మందిని పోషించారని ఫైర్ అయ్యారు.

ఎన్టీఆర్ ని సైతం వ్యక్తిత్వ హననం చేసిన వ్యక్తి చంద్రబాబు అని హాట్ కామెంట్స్ చేశారు. ఇక అసభ్యకరణమైన పోస్టులు పెడితే పీడీ యాక్ట్ అన్న చంద్రబాబు.. తాను పెంచి పోషిస్తున్న సోషల్ మీడియా ఎంత అసభ్యంగా ప్రవర్తిస్తున్నా చర్యలే తీసుకోవడం లేదని ఎద్దేవా చేశారు. జగన్ సతీమణి భారతి పై నీచంగా మాట్లాడిన చేబ్రోలు కిరణ్ అనే ఐటీడీపీ కార్యకర్తను అరెస్ట్ చేసినట్టు డ్రామా చేశారని ఆరోపణలు చేశారు. వైయస్ఆర్ సీపీ వాళ్లను ఇంతమందిని అరెస్ట్ చేసినా పూర్తికాని విచారణ చేబ్రోలు కిరణ్ విషయంలో 12 రోజుల్లో పూర్తి అయిందని, చేబ్రోలు కిరణ్‌ని పెంచి పోషించింది చంద్రబాబేనని, ఆయన హీరో కాదు విలన్ క్యారెక్టర్ అని వైసీపీ నేత ఆగ్రహం వ్యక్తం చేశారు.

# మద్యం కుంభకోణం కేసులో సజ్జల శ్రీధర్‌రెడ్డికి రిమాండ్



అమరావతి,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):మద్యం కుంభకోణం కేసులో సజ్జల శ్రీధర్‌రెడ్డికి మే 6 వరకు ఏసీబీ కోర్టు రిమాండ్ విధించింది. సిట్ అధికారులు ఆయన్ను విజయవాడ జిల్లా జైలుకు తరలించనున్నారు. ఎస్‌పీవై ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని సజ్జల శ్రీధర్‌రెడ్డి మద్యం కుంభకోణం ప్రధాన కుట్రదారుల్లో కీలక నిందితుడిగా ఉన్నాడు. కేసులో ఏ6గా ఉన్న ఆయన్ను సిట్ అధికారులు శుక్రవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో అరెస్టు చేశారు. శనివారం విజయవాడకు తీసుకొచ్చి ఏసీబీ కోర్టులో హాజరుపర్చారు.

2019లో వైకాపా అధికారం చేపట్టాక నూతన మద్యం విధానం ముసుగులో నెలనెలా రూ.50-60 కోట్ల మేర ముడుపులు ఎలా కొల్లగొట్టొచ్చనే దానిపై చర్చించేందుకు నిర్వహించిన సమావేశాలన్నింటిలోనూ వైకాపా ఎంపీ మిథున్‌రెడ్డి, అప్పట్లో ఆ పార్టీ నాయకుడు విజయసాయిరెడ్డి, నాటి ఐటీ సలహాదారు రాజ్ కెసిరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ పూర్వపు ఎండీ వాసుదేవరెడ్డి, ఏపీఎస్‌బీసీఎల్ ప్రత్యేకాధికారి సత్యప్రసాద్‌తో కలిసి శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు

# సెలవులకు ఊరెళ్తున్నారా.. జరభద్రం!

**ఇండ్లకు తాళాలు వేసి దూర ప్రయాణాలు చేసేవారు పోలీస్ వారికి సమాచారం అందించండి**

**ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**




భద్రాద్రి కొత్తగూడెం ,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):వేసవి కాలం సెలవులు ప్రారంభంతో చాలా మంది ప్రయాణాలు చేస్తారు.ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు.ఇంటిని వదిలి దూర ప్రయాణాలు చేసే వారు అప్రమత్తంగా ఉండాలని, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు.వేసవి సెలవుల దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని, ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీని ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈ విషయంలో జిల్లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అయన పలు సూచనలు చేశారు.దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా,ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి.దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెల్లిన వారి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో నిఘాను ఏర్పాటు చేస్తామని తెలిపారు.మీరు ఇంట్లో లేని సమయంలో మీ ఇంటిని గమనిస్తూ ఉండమని మీ ఇంటి దగ్గర గల మీకు నమ్మకమైన ఇరుగు పొరుగు వాళ్ళకు చెప్పడం మంచిదన్నారు.విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదు. ఇంట్లో బంగారు నగలు,నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం.లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను తమ వెంట తీసుకెళ్లాలి.బ్యాగుల్లో బంగారు నగలు,డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గర పెట్టుకోవాలని సూచించారు.ప్రజలు నిరంతరం పోలీసులతో సమన్వయంగా సహకరిస్తే చోరీలను నియంత్రించడం చాలా సులభం.కాలనీల్లో దొంగతనాల నివారణకు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. ఎప్పటికప్పుడు పోలీసులకు అందుబాటులో ఉంటూ అనుమానాస్పద,కొత్త వ్యక్తుల కదలికలపై డయల్ 100 కు ఫోన్ చేసి సమాచారం అందించాలి.

# సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలుపరచాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**




భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, భూభారతి చట్టం లను సమర్థవంతంగా అమలు పరచాలి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శనివారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఎంపిక, రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల పరిశీలన, భూభారతి చట్టం, జలసంచై జన్ భాగి దారి కార్యక్రమంలో భాగంగా ఇంకుడు గుంతలు మరియు పాము పౌండ్స్ నిర్మాణం మరియు త్రాగునీటి సమస్యల పరిష్కారం పై సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల పరిశీలన వేగవంతం చేయాలన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లకు గాను ఇప్పటికే మొదటి విడతలో మండలానికి ఒక గ్రామపంచాయతీ ఎంపిక చేసి ఉన్నారని మిగిలిన గ్రామపంచాయతీలలో లబ్ధిదారుల అర్హుల జాబితా క్షేత్రస్థాయిలో పర్యటించి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు తమ వద్దకు వచ్చిన జాబితాను సంబంధిత మండలాల ఎంపీడీవోలు లేదా మున్సిపల్ కమిషనర్ల కు అందజేసి వారు స్థానికంగా ఉన్న ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు మరియు పంచాయతీ సెక్రటరీల తో సమన్వయం పరచుకొని ఉన్న జాబితాలో పేదల్లో నిరుపేద వారిని గుర్తించి అర్హుల జాబితా రూపొందించాలన్నారు. జాబితాలో పేరు లేని ఎవరైనా నిరుపేదలు ఉంటే వారి పేర్లు కూడా జత పరిచి అర్హుల జాబితా తయారు చేసి స్థానిక శాసనసభ్యులు సహకారంతో జాబితా రూపొందించాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా రాజీవ్ యువ వికాసం పథకం లో భాగంగా వచ్చిన దరఖాస్తులన్నీ త్వరితగతిన పరిశీలన చేపట్టి అర్హుల జాబితా రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వచ్చిన దరఖాస్తులను ఆయా కార్పొరేషన్ల వారీగా క్షేత్రస్థాయిలో బ్యాంకర్లతో కలిసి పరిశీలించి అర్హుల జాబితా రూపొందించాలని అన్నారు. రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు చేసుకున్న వారికి వ్యవసాయ ఆధారిత యూనిట్లు స్థాపన చేసేలా అవగాహన కల్పించాలన్నారు. భూమి ఉన్నవారికి ఆయిల్ పంపు, పందుల పెంపకం, పాడి పరిశ్రమ, పవర్ లోడర్ వంటివి భూమి లేని వారికి చేపల పెంపకం, పుట్టగొడుగుల పెంపకం, పిండి మిల్లు వంటి యూనిట్లు స్థాపించడం ద్వారా వారికి లాభదాయకంగా ఉంటుందని తెలియచెప్పాలన్నారు. జల్ సెంచెయ్ జన్ భాగీ దారి కార్యక్రమం లో భాగంగా జిల్లావ్యాప్తంగా విస్తృతంగా ఇంకుడు గుంతలు, ఫామ్ పౌండ్స్ నిర్మాణాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేపట్టిన నిర్మాణాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఆదేశించారు. భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భూభారతి జిల్లాలో అమలులో భాగంగా రెవెన్యూ రికార్డులను సరిదిద్దాలని అధికారులను ఆదేశించారు. నాన్ డిఎస్ కారణాలను గుర్తించి వాటిని పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ భూ సమస్యల దరఖాస్తులను నివేదిక అందించాలని ఆదేశించారు. అదేవిధంగా రెవెన్యూ అధికారులు తమ పరిధిలో ఉన్నటువంటి రేషన్ కార్డ్ దరఖాస్తులు పరిశీలన మరియు ఎన్నికల దరఖాస్తుల పరిశీలన త్వరితగతిని పూర్తిచేయాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా త్రాగునీటి సమస్య ల పరిష్కారానికి కావలసిన అన్ని చర్యలు తీసుకోవాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. పైప్ లైన్ లో లీకేజీ మరియు పంపుల మరమ్మత్తులు ప్రాతిపదిక మీద పూర్తిచేయాలని ఆదేశించారు. త్రాగునీటి సరఫరా లో ఇబ్బందులు ఉన్నచోట ట్యాంకర్లు తో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు కలగకుండా సరఫరా చేయాలనే ఆదేశించారు. జిల్లాలో ఎక్కడ త్రాగునీటి సమస్య తలెత్తిన వెంటనే మిషన్ భగీరథ అధికారులు దృష్టికి తీసుకురావాలని వాటిని తక్షణమే వారు పరిష్కరించాలని ఆదేశించారు.

# చరిత్రలో నిలిచిపోనున్న సభ వనమా రాఘవ

**మాజీ మంత్రి వనమా నాయకత్వంలో భారీగా రానున్న నాయకులు కార్యకర్తలు**

భద్రాద్రి కొత్తగూడెం ,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):ఏప్రిల్ 27 న చలో వరంగల్ ఎల్కతుర్తి రజతోత్సవ సభకు కొత్తగూడెం నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు కుమారుడు వనమా రాఘవేంద్రరావు అన్నారు.సభకు హాజరయ్యే ప్రజలకు



ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు జరుగుతున్నాయని సభ ప్రాంగణం దగ్గర జరుగుతున్నా ఏర్పాట్లను సభా ప్రాంగణానికి శుక్రవారం వెళ్లి పరిశీలించటం జరిగింది అని ఎవరికీ ఇబ్బంది లేకుండా బిఆర్ఎస్ పార్టీ నాయకత్వం ఏర్పాట్లు చేస్తుంది అని అన్నారు.ఆదివారం ఏప్రిల్ 27వ తేదీన వరంగల్ లోని ఎలుకతుర్తి ప్రాంతంలో జరగనున్న సభ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ బాపు తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో జరుగుతున్న పార్టీ రజితోత్సవ బహిరంగ సభకు కొత్తగూడెం నియోజకవర్గం వ్యాప్తంగా అత్యధిక సంఖ్యలో బిఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని 10 లక్షల మంది జనంతో 1250 ఎకరాల స్థలంలో 1000 ఎకరాల పార్కింగ్ స్థలం 250 ఎకరాల సభ ప్రాంగణం..

2 వేల మంది పోలీసులు 2 వేల మంది ప్రైవేట్ సెక్యూరిటీ.4 వేల బలగాలతో బందోబస్తు నడుమ

10 లక్షల వాటర్ బాటిళ్లు.10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు..

50 మెడికల్ క్యాంపులు.10 అంబులెన్సులు.200 ల జనరేటర్లు.200 ల సీసీ కెమెరాలు..500 ల టాయిలెట్స్..

50 క్రేన్లు..50 పెట్రోలింగ్ వాహనాలతో భారీ ఏర్పాట్లు చేస్తున్నారు కావున లక్షలాదిగా కదులుదాం తెలంగాణ సత్తా చాటుదాం అని ప్రతి ఒక్క కార్యకర్త ఆదివారం ఉదయం ఇల్లందు క్రాస్ రోడ్డు వద్దకు అధిక సంఖ్యలో పాల్గొనాలని వనమా రాఘవ పిలుపునిచ్చారు

# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ చొరవతో ఎయిర్ పోర్ట్ కు గ్రీన్ సిగ్నల్ అంతర్గాం పాలకుర్తి మండల ప్రజల్లో చిగురించిన ఆశలు



రామగుండం,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):రామగుండంలో ఎయిర్ పోర్ట్ నిర్మించాలని స్థల సేకరణ పై రి సర్వే చేయాలని గత పది రోజుల క్రితం కేంద్ర పౌర విమానయానా శాఖ మంత్రి కి వినతి వెంటనే స్పందించిన ఎయిర్ ఫోర్స్ అథారిటీ నిన్న ఎయిర్పోర్ట్ భూములను పరిశీలించారు.పెద్దపల్లి జిల్లాలో ఎయిర్ పోర్ట్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చే యోచనలో ఎయిర్ ఫోర్స్ అథారిటీ రీ సర్వే ఆశలతో రెండు దశాబ్దాల కల నెరవేరబోతుంది. అంతర్గాం మండల కేంద్రంలోని టెక్స్టైల్ భూములను ఇండియన్ ఎయిర్ ఫోర్స్ అథారిటీ ఉన్నతాధికారులు పర్యటించారు.ఎయిర్పోర్ట్ ప్రతిపాదిత స్థలాన్ని సందర్శించారు.గతంలో సమర్పించిన భూ రికార్డుల ఆధారంగా ఆ స్థలాన్ని పరిశీలించారు. సమీపంలోని రైల్వే ట్రాక్ రాజీవ్ రోడ్డు కనెక్టివిటీ ఇరువైపులా పట్టణాలు తదితర అంశాలపై రెవెన్యూ అధికారులతో చర్చించారు . అక్కడి నుండి బసంత్ నగర్ ఎయిర్పోర్ట్ భూములు పరిశీలించారు . ఎయిర్పోర్ట్ నిర్మాణం ఎంతో అవసరం కాగా అంతర్గాం,బసంత్ నగర్ కేంద్రాల్లో దానిని ఎక్కడ నిర్మిస్తారనే ల్యాండ్ మార్క్ వంటి అంశాలు పరిశీలిస్తున్నారు

# జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పాత టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు మరియు విడి భాగాల బహిరంగ వేలంపాట విజయవంతంగా నిర్వహణ, జిల్లా ఎస్పీ కే,నారాయణ రెడ్డి,ఐపీఎస్



వికారాబాద్ జిల్లా,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):వికారాబాద్ జిల్లా ప్రజలకు మరియు ఆసక్తిగల వ్యాపారులకు ఇదివరకే తెలియజేసిన విధంగా, శనివారం వికారాబాద్ జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో, జిల్లా ఎస్పీ కే,నారాయణ రెడ్డి, ఐపీఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, పోలీస్ శాఖకు చెందిన వాహనాల పాత టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు మరియు ఇతర పనికిరాని వాహనాల విడి భాగాల బహిరంగ వేలంపాటను విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ ఆస్తుల విషయంలో పూర్తి పారదర్శకత పాటించాలనే ఉద్దేశ్యంతో, ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ వేలం నిర్వహించినట్లు ఎస్పీ గారు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కే,నారాయణ రెడ్డి మాట్లాడుతూ, "ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ, పూర్తి పారదర్శకతతో ఈ బహిరంగ వేలం ప్రక్రియను నిర్వహించాము. పోలీస్ శాఖ ఆధీనంలో ఉండి, వినియోగానికి పూర్తిగా పనికిరాని పాత టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు, ఇతర విడి భాగాలను ఈ విధంగా వేలం వేయడం ద్వారా వాటిని నియమ నిబంధనల ప్రకారం తొలగించడం జరుగుతుంది. ఈ వేలం ప్రక్రియ ఎటువంటి అవాంతరాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా ముగిసింది. వేలంలో పాల్గొని సహకరించిన వ్యాపారులందరికీ మా ధన్యవాదాలు అని ఎస్పీ పేర్కొన్నారు. ఈ వేలంపాట ప్రక్రియను పోలీస్ అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేయడం జరిగింది.



ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి వీరేశ్ , ఆర్ఐ లు అంజత్ పాషా,డేవిడ్ విజయ్ లు, ఇతర పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మినీ హార్ట్ ఎటాక్ వచ్చే ముందు శరీరంలో కనిపించే లక్షణాలు

హెల్త్ న్యూస్ ,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):ప్రస్తుత ఆధునిక కాలంలో చాలా మంది లైఫ్ స్టైల్ మీద ఎక్కువగా ఫోకస్ పెట్టడం లేదు. ఉరుకుల పరుగుల జీవితంలో ఓ పక్కా ప్రణాళిక లేకుండా బతికేస్తున్నారు. సరైన టైంలో తినకపోవడం, జంక్ ఫుడ్ తినడం, స్మోకింగ్, డ్రింకింగ్ ఇలా ఓ పద్ధతి లేకుండా జీవిస్తున్నారు. దీంతో.. చాలా ఆరోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారు.



అందులో ముఖ్యంగా ప్రపంచం మొత్తాన్ని భయపెడుతున్న ఓ అంశం ఒకటి ఉంది. అదే గుండెపోటు . ఈ రోజుల్లో చాలా మంది గుండె పోటుతో ఆకస్మాత్తుగా చనిపోతున్నారు. యువత కూడా గుండె పోటు బారిన పడుతున్నారు.

సాధారణంగా గుండెపోటు అనగానే తీవ్రంగా ఉంటుందని అనుకుంటాం. కానీ అన్ని గుండెపోట్లు భారీగా ఉండవు. కొన్ని గుండెపోట్లు తక్కువ ప్రాణాంతకం. కొన్ని నిమిషాలు మాత్రమే ఉంటాయి. వీటిని మినీ-హార్ట్ ఎటాక్స్ అంటారు. మినీ హార్ట్ ఎటాక్ గుండెపోటు కంటే చాలా భిన్నంగా ఉంటుంది. ఇది తక్కువ తీవ్రమైంది. గుండెకు తక్కువ నష్టం కలిగిస్తుంది. అయినప్పటికీ, దీనికి తక్షణ వైద్య సహాయం అవసరం. ఎందుకంటే మినీ హార్ట్ ఎటాక్ సంకేతాలను నిర్లక్ష్యం చేయడం ప్రమాదకరం.మినీ హార్ట్ ఎటాక్ అంటే ఏంటి? లక్షణాలు ఎలా ఉంటాయి

**మినీ హార్ట్ ఎటాక్ అంటే ఏంటి?**

మినీ హార్ట్ ఎటాక్, దీనిని మైనర్ లేదా తేలికపాటి హార్ట్ ఎటాక్ లేదా నాన్-%ూ% ఎలివేషన్ మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ అని కూడా పిలుస్తారు. ఇది గుండెకు రక్త ప్రసరణలో తాత్కాలిక అంతరాయం కలిగిస్తుంది. ఇది గుండెపోటు లాగా అనిపించినప్పటికీ, దాని లక్షణాలు ఉన్నంత కాలం ఉండవు. “ ఇది కొన్ని నిమిషాలు మాత్రమే ఉంటుంది. గుండె కండరాలకు శాశ్వత నష్టం కలిగించకుండా గుండెపోటు లాంటి లక్షణాలను కలిగిస్తుంది” అని కన్సల్టెంట్ కార్డియాక్ సర్జన్ డాక్టర్ బిపిన్‌చంద్ర భామ్రే వివరించారు. ఇతర రకాల హార్ట్ ఎటాక్‌లతో పోలిస్తే దీని ప్రభావం తక్కువగా ఉండవచ్చు, కానీ ఇది ఇప్పటికీ తీవ్రమైన పరిస్థితి. మినీ హార్ట్ ఎటాక్ సంకేతాలు ఎలా ఉంటాయో తెలుసుకుందాం.

**చెమటలు పట్టడం**

చెమట యొక్క ప్రధాన విధి శరీరం వేడిగా మారడం ప్రారంభించినప్పుడు దాని ఉష్ణోగ్రతను తగ్గించడం. ఏ ప్రత్యేక కారణం లేకుండా అధికంగా చెమట పట్టడం గుండెపోటు లేదా మినీ హార్ట్ ఎటాక్ ముందస్తు సంకేతం కావచ్చు. గుండెపోటు కారణంగా హార్ట్ సరిగ్గా పనిచేయడంలో ఇబ్బంది పడుతుంది. శరీరం మూసుకుపోయిన ధమనుల ద్వారా రక్తాన్ని పంప్ చేయడానికి కష్టపడి పనిచేస్తుంది. దీని వల్ల శరీరం ఉష్ణోగ్రతను నిర్వహించడానికి ఎక్కువ కష్టపడుతుంది. దీంతో సాధారణం కంటే ఎక్కువగా చెమట పడుతుంది.

**శ్వాస ఆడకపోవడం**

వైద్యపరంగా డిస్న్పియా అని పిలువబడే ఇది ఒక తీవ్రమైన సమస్య. దీనిలో ఒక వ్యక్తి శ్వాస తీసుకోవడం చాలా కష్టంగా భావిస్తారు. గుండెకు ఆక్సిజన్ సరఫరా పరిమితం అవుతుంది. ఎక్కువగా శ్వాస తీసుకోవడం వల్ల ఛాతీలో తీవ్రమైన నొప్పి, బిగుతుగా అనిపించడం, అలాగే ఊపిరాడనట్లు అనిపించడం జరుగుతుంది. ఈ లక్షణాలు ఉంటే లైట్ తీసుకోకండి. వెంటనే అలర్ట్ అయి డాక్టర్‌ని సంప్రదించి తగిన వైద్య పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**ఛాతీ నొప్పి**

ఇది ఛాతీలో సాధారణంగా ముందు భాగంలో కలిగే ఒక రకమైన అసౌకర్యం లేదా తీవ్రమైన నొప్పి. చేతులు (సాధారణంగా ఎడమ చేతిలో), దవడ, వీపు, లేదా మెడ, భుజాలలో తీవ్ర నొప్పి, ఒత్తిడి వంటి అనుభూతిని అనుభవించవచ్చు. గుండెపోటు వల్ల కలిగే ఛాతీ నొప్పి నిరంతరంగా ఉంటుంది. విశ్రాంతి తీసుకున్న తర్వాత కూడా తగ్గదు. ఈ నొప్పి కంటిన్యూగా ఉంటే.. వెంటనే వైద్యుణ్ని సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**తల తిరగడం**

ఎవరికైనా గుండెపోటు వస్తే, తల తిరుగుతున్నట్టు అనిపిస్తుంది. దీనివల్ల వారు సమతుల్యత కోల్పోతారు. ఇది గుండెకు రక్త ప్రవాహం తగ్గడం యొక్క లక్షణం. ఇలా జరగడం వల్ల స్పృహ తప్పి పడిపోతుంటారు. అందుకే తల తిరుగుతున్నప్పుడు పడిపోవడం లేదా గాయాలను నివారించడానికి ఎల్లప్పుడూ స్థిరమైన ప్రదేశంలో కూర్చోవాలని డాక్టర్ సలహా ఇస్తున్నారు.

**గుండెపోటు VS మినీ హార్ట్ ఎటాక్**


గుండెపోటు అనేది రక్త ప్రసరణలో దీర్ఘకాలం పాటు అంతరాయం ఏర్పడటం వల్ల వస్తుంది. అదే మినీ హార్ట్ ఎటాక్ అనేది గుండె కండరాలకు రక్త ప్రసణరలో పాక్షిక అంతరాయం ఏర్పడటం వల్ల వస్తుంది.

గుండెపోటు అనేది తక్షణ వైద్య సహాయం అవసరమయ్యే ఒక అత్యవసర పరిస్థితి. ఎందుకంటే రక్త ప్రసరణ త్వరగా పునరుద్ధరించబడకపోతే అది గుండెకు శాశ్వత నష్టాన్ని కలిగిస్తుంది. మినీ హార్ట్ ఎటాక్ గుండెపోటులా అనిపించవచ్చు. కానీ సాధారణంగా తక్కువ తీవ్రమైంది. కొన్ని నిమిషాల పాటు మాత్రమే ఉంటుంది.

గుండెపోటు లక్షణాలలో ఛాతీ నొప్పి , చేతులు, మెడ, దవడ, కడుపు వరకు వ్యాపించడం, శ్వాస ఆడకపోవడం, చెమట పట్టడం, తలతిరగడం వంటివి ఉంటాయి. మినీ హార్ట్ ఎటాక్ లక్షణాలు కూడా గుండెపోటు లక్షణాలతో సమానంగా ఉంటాయి. కానీ గుండె కండరాలకు తక్కువ నష్టం వాటిల్లుతుంది.

# రోజుకి మూడు లీటర్లా నాలుగు లీటర్లా అన్న కన్ ఫ్యూజన్ వద్దు

హెల్త్ న్యూస్ ,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ):వేసవి కాలం వచ్చిందంటే అందరూ ఇచ్చే సలహా ఒక్కటే. వీలైనంత వరకూ ఎక్కువ మొత్తంలో నీళ్లు తాగాలని. ఈ సలహా అందరూ ఇస్తున్నారు సరే. కానీ రోజుకి సరిగ్గా ఎన్ని నీళ్లు తాగాలి. దీనికో లెక్క అంటూ ఉందా అన్న అనుమానాలూ ఉన్నాయి. నిజానికి ఇదేమీ కొత్త విషయం కాకపోవచ్చు. కొత్త ప్రశ్న కూడా కాదు. ఎందుకంటే చాలా మంది చాలా రకాలుగా దీని గురించి వివరించారు.



రోజుకి కనీసం మూడు లీటర్ల నీళ్లు తాగాలని కొందరు సలహా ఇస్తారు. అలా కాదు..రోజుకి నాలుగైదు లీటర్లు తాగాల్సిందే అని ఇంకొందరు అంటారు. ఈ కన్ ఫ్యూజన్ ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. మిగతా రోజుల్లో అంటే పరవాలేదు. కానీ వేసవిలో ఈ లెక్క సరిగ్గా ఉండాల్సిందే. ఎప్పటికప్పుడు శరీరంలో ఉన్న వాటర్ కంటెంట్ ఆవిరైపోతూ ఉంటుంది. అందుకు తగ్గట్టుగా వాటర్ ఇన్ టేక్ లేకపోతే డీహైడ్రేషన్ కి గురయ్యే ప్రమాదముంది. అందుకే..రోజుకి సరిగ్గా ఎన్ని లీటర్ల నీళ్లు తీసుకుంటే సమస్యలు రావు అన్నది క్లియర్ గా తెలుసుకోవాలి. దీనిపై యూకేకి చెందిన ఓ డాక్టర్ క్లారిటీ ఇచ్చారు. రోజుకి ఓ వ్యక్తి ఎన్ని లీటర్ల నీళ్లు తాగితే ఆరోగ్యంగా ఉంటారో వివరించారు.

**డాక్టర్ ఏం చెప్పారంటే**

యూకేకి చెందిన డాక్టర్ టోనీ ఫించమ్ రోజుకి ఎన్ని నీళ్లు తాగాలో చెప్పారు. నిజానికి ఓ వ్యక్తి శరీరం ఎలా ఉందనేది వాటర్ ఇన్ టేక్ పైనే ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు ఈ డాక్టర్. కేవలం వేసవి అని కాకుండా..మన బాడీ ఎప్పుడైనా సరే హైడ్రేటెడ్ గా ఉండడం చాలా అవసరం. అయితే వేసవిలో ఇంకాస్త ఎక్కువ జాగ్రత్తలు తీసుకోవాలి. డీహైడ్రేషన్ కి గురైతే మెదడు పని చేసే తీరుపైనా ప్రతికూల ప్రభావం పడుతుంది. అంతే కాదు. గుండెపైనా ఎఫెక్ట్ తప్పదు. కిడ్నీలు సరిగ్గా పని చేయాలన్నా, యూరినరీ ఇన్ ఫెక్షన్స్ తగ్గిపోవాలన్నా రోజూ సరైన మోతాదులో నీళు తాగాలి. మలవిసర్జన సాఫీగా జరగాలన్నా ఇది ముఖ్యమే. అందుకే మలబద్ధకం సమస్య ఉన్న వాళ్లు నీళ్లు ఎక్కువగా తీసుకోవాలని డాక్టర్లు సూచిస్తుంటారు.

**ఎన్ని లీటర్లు తాగితే మంచిది**

డాక్టర్ టోనీ ఫించమ్ చెప్పింది ఏంటంటే..రోజుకి రెండు లీటర్ల నీళ్లు తీసుకుంటే చాలు. అయితే..ఇది వాతావరణాన్ని బట్టి మారుతూ ఉంటుంది. ఉష్ణోగ్రతలు మరీ ఎక్కువగా ఉన్నప్పుడు కాస్తంత ఎక్కువగా తీసుకోవాలి. దీనికీ ఓ లెక్క ఉంది. రోజుకి 8 గ్లాసుల నీళ్లు తప్పనిసరిగా తీసుకోవాలి. లేదా 6 నుంచి 8 గ్లాసుల వరకూ తీసుకున్నా బాడీ హైడ్రేటెడ్ గానే ఉంటుంది. ముఖ్యమైన విషయం ఏంటంటే కేవలం నీళ్లు అనే కాకుండా ఫ్లుయిడ్స్ రూపంలోనూ తీసుకోవచ్చు. అంటే..కొవ్వు తక్కువగా ఉన్న పాలు, టీ లేదా కాఫీ రూపంలోనూ ఈ ఫ్లుయిడ్స్ అందేలా చూసుకోవాలి. కానీ..నీళ్లకే ఎక్కువగా ప్రియార్టీ ఇవ్వాలంటున్నారు డాక్టర్ ఫించమ్.

**నీళ్లు మాత్రమే కాదు**


నీళ్లంట కేవలం నీళ్లు మాత్రమే కాదు. బాడీని హైడ్రేటెడ్ గా ఉంచే మరే నీళ్లైనా తీసుకోవచ్చని వివరిస్తున్నారు డాక్టర్ టోనీ ఫించమ్. కొబ్బరి నీళ్లు తీసుకోవచ్చు. లేదా ఇంకేదైనా పండ్ల రసాలు తాగొచ్చు. కానీ ఆల్కహాల్ విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాల్సిందే. ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నప్పుడు మద్యం మితిమీరి తీసుకుంటే చాలా ప్రమాదకరం. ఈ అలవాటు మరెన్నో అనారోగ్యాలకు దారి తీస్తుంది.

**మరీ అతిగా తీసుకోవద్దు**

కొంత మంది హైడ్రేటెడ్ గా ఉండాలి కదా అని అతి జాగ్రత్తతో విపరీతంగా నీళ్లు తాగేస్తుంటారు. కానీ ఇలా చేయడం ప్రమాదకరం అంటున్నారు డాక్టర్ టోనీ. నిజానికి కొంత మంది రోజుకి మూడు నాలుగు లీటర్ల నీళ్లు తాగాలని చెబుతుంటారు. అయితే..కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు ఏమీ లేని వాళ్లు నాలుగు లీటర్ల నీళ్లు తీసుకుంటే పెద్దగా ఇబ్బంది ఉండదు. కానీ..ఈ జబ్బులున్న వాళు మరీ అతిగా వాటర్ తాగడం వల్ల కిడ్నీలపై ఒత్తిడి పడుతుంది. ఇది ఒక్కోసారి తీవ్ర అనారోగ్యాలకు దారి తీస్తుంది.

**ఎలా తాగితే బెటర్**

నీళ్లు తాగాలి సరే. కానీ ఏ టైమ్ లో తీసుకుంటే మంచిది అన్నది మరో ప్రశ్న. అయితే..యావరేజ్ గా రోజుకు రెండు లీటర్ల నీళ్లు తీసుకోవాలి. ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసిన తరవాత ఓ సారి మధ్యాహ్నం లంచ్ చేసే ముందు తాగాలి. ఏదైనా తిన్న తరవాత ఎక్కువ మొత్తంలో నీళ్లు తాగితే ఆహారం జీర్ణం కాదు. ఇక రాత్రి పూట మీ బెడ్ పక్కన ఓ గ్లాస్ వాటర్ పెట్టుకుని నిద్రపోవడం మంచిది. పడుకునే ముందు ఆ నీళ్లు తాగాలి. అయితే..మరీ అతిగా తాగితే బ్లాడర్ నిండిపోతుంది. యూరిన్ పాస్ చేయడానికి పదేపదే లేవాల్సి వస్తుంది. అందుకే మితంగా నిద్ర పోవాలి.



# క్రీడలు





## జోక్ కాదు.. పాక్‌తో క్రికెట్ మ్యాచ్‌లే వద్దు : సౌరవ్ గంగూలీ



స్పోర్ట్స్ న్యూస్ ,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): పెహల్గామ్ ఉగ్రదాడి ఘటన పట్ల భారత మాజీ క్రికెటర్, బీసీసీఐ మాజీ అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ ఆగ్రహం వ్యక్తం చేశారు. పాకిస్థాన్‌తో అన్ని క్రికెట్ సంబంధాలను తెంచుకోవాలని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కోల్‌కతాలో ఆయన ఓ వార్తా సంస్థతో మాట్లాడారు. పాకిస్థాన్‌తో క్రికెట్ బంధాన్ని వంద శాతం నిలిపివేయాలని, చాలా కఠిన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని, ఇలాంటి ఘటనలు జరగడం జోక్‌గా తీసుకోవద్దు అని, ఉగ్రవాదాన్ని సహించలేమని గంగూలీ తెలిపారు. వాస్తవానికి చాన్నాళ్ల నుంచి పాక్, ఇండియా మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సిరీస్ జరగడం లేదు. ఇటీవల కేవలం ఐసీసీ నిర్వహించే ఈవెంట్లలో మాత్రమే ఆ రెండు దేశాలు పోటీపడుతున్నాయి.

రెండు దేశాల మధ్య ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో 2008 నుంచి పాక్‌లో ఇండియా పర్యటించలేదు. చివరిసారి ఆసియాకప్‌లో ఆ జట్లు తలపడ్డాయి. 2012-13లో చివరిసారి ద్వైపాక్షిక సిరీస్‌లో పాల్గొన్నాయి. ఇటీవల నిర్వహించిన ఐసీసీ టోర్నీలో పాల్గొన్నా.. పాకిస్థాన్‌లో ఆడేందుకు మాత్రం ఇండియా నిరాకరించింది. దుబాయ్‌లోనే ఆ దేశంతో మ్యాచ్‌లు ఆడింది. ఇండియా, పాకిస్థాన్ మధ్య హైబ్రిడ్ మోడల్ క్రికెట్ జరగాలని ఇటీవల ఐసీసీ నిర్ణయించిన విషయం తెలిసిందే. తటస్థ వేదికలపై ఆడేందుకు నిర్ణయించారు. కానీ ఇప్పుడు ఆ వేదికల్లోనూ ఆడరాదు అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

## వారికంటే ఐపీఎల్‌లో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్ భత్యమే ఎక్కువ: సునీల్ గావస్కర్

స్పోర్ట్స్ న్యూస్ ,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): భారత జట్టుకు ఎంపిక కావాలంటే ఇప్పుడు సులువైన మార్గం ఐపీఎల్ . ఒకప్పుడు దేశవాళీ క్రికెట్‌లో మంచి ఆటతీరు కనబరిస్తే దక్కున అవకాశాలు వచ్చేవి. ఇప్పుడైతే ఐపీఎల్‌లో నిలకడగా ఆడుతున్నాడా? లేదా? అనేది మేనేజ్‌మెంట్ చూస్తుందనడంలో సందేహం లేదు. అలాగని రంజీల్లో ఆడేవారికి విలువ లేదా? అంటే ఉంది కానీ ఐపీఎల్‌తో పోలిస్తే అవకాశాలపరంగానే కాకుండా



జీతభత్యాల్లోనూ వ్యత్యాసం ఉందనేది మాజీ క్రికెటర్ల అభిప్రాయం. ఈ అంశంపై క్రికెట్ దిగ్గజం సునీల్ గావస్కర్ తన విశ్లేషణను వెల్లడించాడు.

"పెద్దగా పరిచయం లేని క్రికెటర్ కూడా ఐపీఎల్‌లో ఒక్క మంచి ఇన్నింగ్స్ ఆడినా చాలు గొప్ప గౌరవం అందుకొంటాడు. అదే జాతీయ ఛాంపియన్‌షిప్ రంజీ ట్రోఫీలో ఎంత రాణించినా కనీసం హెడ్‌లైన్స్‌లోనూ కనిపించడు. ఐపీఎల్‌లో అలా కాదు. ఇప్పటికే ఎన్నో సందర్భాలను మనం చూశాం. సీజన్‌లో ఒకటి లేదా రెండు మ్యాచుల్లో దూకుడుగా ఆడితే అతడి పేరు మారుమోగిపోతుంది. కెరీర్ మొత్తం రంజీ ట్రోఫీ ఆడినా అది సాధ్యం కాదు. ఐపీఎల్‌కున్న భారీ ఆదరణే దీనికి కారణం. బ్రాడ్‌కాస్ట్‌పరంగానూ స్పాన్సర్‌షిప్ హక్కులు రూ.కోట్లలో ఉంటాయి. ఐపీఎల్ కంటే ఎక్కువగా దేశవాళీలో ఆడే వారికి ఇది పెద్దగా రుచించని వాస్తవం. రంజీ ట్రోఫీ, విజయ్ హజారే, సయ్యద్ ముస్తాక్ అలీ సీజన్‌లు అన్నీ కలిపి ఆడినా.. ఐపీఎల్‌లో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌కు వచ్చే కనీస మొత్తం రూ.30 లక్షలకు దరిదాపుల్లో ఉండదు. ఈ అసమానతను తగ్గించాల్సిన అవసరం బీసీసీఐతోపాటు అన్ని రాష్ట్రాల క్రికెట్ బోర్డులపై ఉంది. ఇప్పటికే ముంబయి తమ రంజీ ప్లేయర్లకు బీసీసీఐతో సమానంగా చెల్లింపులు చేస్తోంది" అని గావస్కర్ వెల్లడించాడు.

ప్రస్తుతం స్టార్లుగా మారిన బుమ్రా, హార్దిక్, సిరాజ్, యశస్వి, కేఎల్ రాహుల్, చాహల్.. ఇలా చాలామంది జాతీయజట్టుకు ఎంపికైనవారే. తాజాగా 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ రాజస్థాన్‌కు ప్రాతినిధ్యం వహిస్తూ రూ.1.1 కోట్ల ప్యాకేజీని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే.

## ధోనీ ఎప్పుడూ వేలంలో పాల్గొనలేదు: సురేశ్ రైనా

స్పోర్ట్స్ న్యూస్ ,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్‌కు వెళ్లడం దాదాపు కష్టమే. తొమ్మిది మ్యాచుల్లో కేవలం రెండే విజయాలు సాధించిన సీఎస్కే.. మిగిలిన ఐదు గెలిచినా నాకౌట్‌కు వెళ్తుందని చెప్పడం కష్టమే. అయితే, ఇతర జట్ల అవకాశాలను ఎలా ప్రభావితం చేస్తుందనేదే ఇక్కడ ఆసక్తికర అంశం. మెగా వేలం సందర్భంగా సరైన ఆటగాళ్లను ఎంపిక చేసుకోవడంలో సీఎస్కే వెనకబడిందని మాజీ క్రికెటర్ సురేశ్ రైనా వ్యాఖ్యానించాడు. ధోనీ ఉన్నా.. మిగతా క్రికెటర్లు రాణిస్తేనే విజయం వరిస్తుందని పేర్కొన్నాడు.



అయితే, ధోనీ ఎప్పుడూ వేలంలో పాల్గొనేవాడు కాదని గుర్తు చేశాడు.

"కాశీ సర్‌కు అడ్మినిస్ట్రేషన్‌కు 30ఏళ్లకుపైగా అనుభవం ఉంది. రూపా మేడమ్‌కు క్రికెట్ వ్యవహారాలు, ఆటగాళ్లను ఎలా కొనుగోలు చేయాలి, గ్రూప్‌ను ఎలా నిర్వహించాలనే విషయాలపై పట్టు ఉంది. అయితే, ఈసారి మాత్రం సరైన ఎంపికలు చేసినట్లు అనిపించలేదు. ఇది ప్రతిఒక్కరి భావన. ధోనీ ఉన్నా కూడా ఇలా ఎందుకు జరిగిందని కొందరు అడుగుతారు. నిజాయతీగా చెప్పాలంటే.. నేను ఎప్పుడూ వేలం ప్రక్రియకు హాజరుకాలేదు. అలాంటి చర్చల్లో భాగం కాలేదు. నేనెప్పుడైనా సరే రిటైన్ చేసుకున్న ప్లేయర్ల గురించే మాట్లాడేవాడిని. ధోనీ కూడా తన నిర్ణయం ఏంటో చెప్పేవాడు. అంతేకానీ, వేలంలో ఎప్పుడూ భాగం కాలేదు. కోర్ గ్రూప్‌లోని సభ్యులే ఆక్షన్‌లో పాల్గొంటారు. ధోనీ ఇలాంటి వేలానికి హాజరుకాడు. ఓ నలుగైదుగురు పేర్లను మాత్రమే సూచిస్తాడు. ఎవరిని రిటైన్ చేసుకోవాలో చెబుతాడు. 43 ఏళ్ల వయసులో అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా బరిలోకి దిగిన ధోనీ కష్టపడుతుంటే.. మిగతా పది మంది ఏం చేస్తున్నట్లు? అందులో కొందరికి రూ.18 కోట్లు, రూ.17 కోట్లు, రూ.12 కోట్లు దక్కాయి. మేనేజ్‌మెంట్ నమ్మి అవకాశం ఇచ్చినప్పుడు సద్వినియోగం చేసుకోవాలి. కానీ, ప్రతిసారీ అదే తప్పులతో విఫలం కావడం చూస్తున్నాం" అని రైనా వ్యాఖ్యానించాడు.

**ఇప్పటికీ మాది మంచి జట్టే: ఫ్లెమింగ్**

"ఈ ఓటమిపై మాట్లాడటం కష్టంగా అనిపిస్తోంది. మా దగ్గరున్న అత్యుత్తమ క్రికెటర్లతో సరైన ప్రదర్శన చేసేందుకు ప్రయత్నించాం. మా స్టైల్ క్రికెట్ ఆడాం. ఆక్షన్‌లో మంచి జట్టును తయారుచేసుకోవడం కీలకం. ఈ విషయంలో మాకంటే ఇతర టీమ్‌లు కాస్త మెరుగ్గా ఉన్నాయి. టాప్ ఆర్డర్ నుంచి కింది వరుస వరకూ ప్రతిఒక్కరూ బాధ్యత తీసుకోవాలి. కీలక ఆటగాళ్లకు గాయాలు, కొందరు ఫామ్‌లో లేకపోవడం కూడా ప్రభావం చూపించింది" అని సీఎస్కే కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ వెల్లడించాడు.

**ఇక ట్రయల్ రన్‌లా..: రాయుడు**

"ప్రస్తుత సీజన్‌లో సీఎస్కే పరిస్థితి బాగోలేదు. అథమంలో అథమంగా మారింది. అయితే, ఇక నుంచి నేర్చుకొనేందుకు చక్కటి అవకాశం వచ్చినట్లే. ఎంఎస్ ధోనీ కూడా వచ్చే ఎడిషన్ కోసం జట్టును తయారుచేసే పనిలో పడతాడు. ఇప్పుడు డెవాల్డ్ బ్రెవిస్, ఆయుష్ మాత్రే వంటి కుర్రాళ్లు వెలుగులోకి వచ్చారు. భవిష్యత్తు సీజన్లలో వారే కీలకంగా మారే అవకాశం లేకపోలేదు. వ్యక్తిత్వపరంగా మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. ఇప్పుడంతా ట్రయల్‌రన్‌లా సీఎస్కే జట్టును చూడొచ్చు" అని అంబటిరాయుడు వ్యాఖ్యానించాడు.

## ఆసియా జోహాన్, కెవిన్

స్పోర్ట్స్ న్యూస్ ,26 ఏప్రిల్ (క్రాంతి న్యూస్ ): ఎఫ్ఐఎమ్ ఆసియా రోడ్ రేసింగ్ చాంపియన్‌షిప్ కోసం రంగం సిద్ధమైంది. థాయ్‌లాండ్ వేదికగా ఈనెల 27వ వరకు జరుగనున్న రేసింగ్ కోసం హోండా ప్రకటించిన జట్టులో భారత్ నుంచి జోహాన్ రీవ్స్, కెవిన్ కింటాల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆసియాలోనే అత్యంత పోటీ ఉండే రేసింగ్ సర్క్యూట్లలో




ఒకటైన థాయ్‌లాండ్ రేసింగ్‌లో జోహాన్, కెవిన్..అంతర్జాతీయ రేసర్లతో పోటీపడనున్నారు. 2025 ఎఫ్ఐఎమ్ ఆసియా రోడ్ రేసింగ్ చాంపియన్‌షిప్‌లో మొత్తం ఆరు రౌండ్లు జరుగనున్నాయి. థాయ్‌లాండ్‌లోని చాంగ్ ఇంటర్నేషనల్ సర్క్యూట్‌లో తొలి రౌండ్ మొదలుకానుంది. కెవిన్ ఇప్పటికే ఏఆర్ఆర్సీ సీజన్లలో అనుభవం పొందిన రైడర్ కాగా, జోహాన్ మాత్రం తొలిసారి అంతర్జాతీయ టోర్నీలో పోటీపడుతున్నాడు.

## 'డాకు మహారాజ్'.. ఆ విషయంలో నెట్‌ఫ్లిక్స్ సారీ చెప్పింది: ఊర్వశీ రౌతేలా



బాలకృష్ణ హీరోగా నటించిన రీసెంట్ చిత్రం 'డాకు మహారాజ్ . ఇందులో నటించి ప్రేక్షకులను అలరించారు బాలీవుడ్ నటి ఊర్వశీ రౌతేలా . ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌కు సంబంధించిన పోస్టర్‌పై ఊర్వశీ రౌతేలా ఫొటో లేకపోవడం అప్పట్లో చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. ఈ విషయంపై తాజాగా ఊర్వశీ రౌతేలా స్పందించారు. ఈ విషయంలో నెట్‌ఫ్లిక్స్ తమ టీమ్‌కు సారీ చెప్పిందన్నారు.

"ఒరిజినల్ రిలీజ్ పోస్టర్‌లో ఉన్న నా ఫొటోని తొలగించి నెట్‌ఫ్లిక్స్ అదే పోస్టర్ షేర్ చేసింది. నెట్‌ఫ్లిక్స్ కావాలనే అలా చేసిందని అందరూ అనుకున్నారు. అందులో ఎలాంటి నిజం లేదు. నెట్‌ఫ్లిక్స్ కావాలని ఇలాంటి నిర్ణయం తీసుకోలేదు. అది ఉద్దేశపూర్వకంగా ఆ పోస్టర్ షేర్ చేయలేదు. అనుకోకుండా జరిగింది. ఆ ఓటీటీ సంస్థ తప్పు గ్రహించి.. మాకు సారీ చెప్పింది. ఆ తర్వాత నా ఫొటోలతో ఉన్న కొత్త పోస్టర్లను షేర్ చేసింది. కాకపోతే, తొలిసారి షేర్ చేసిన పోస్టర్‌లో నా ఫొటో లేకపోవడంపై అభిమానులు ఆగ్రహానికి గురయ్యారు" అని ఆమె వెల్లడించారు.

యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా 'డాకు మహారాజ్' తెరకెక్కింది. బాబీ దర్శకుడు. సంక్రాంతి కానుకగా ఇది విడుదలై బాక్సాఫీస్ వద్ద ఉత్తమ ప్రదర్శన కనబరిచింది. ఇందులో పోలీస్ పాత్రలో కనిపించారు ఊర్వశీ రౌతేలా. 'దబిడి దిబిడి' అనే సాంగ్ కోసం కూడా ఆమె వర్క్ చేశారు. ఈ పాట అంతటా వైరల్ అయింది. 'డాకు మహారాజ్' విడుదలయ్యాక నార్త్‌లో పలు ఇంటర్వ్యూలో ఊర్వశీ పాల్గొన్నారు. ఇందులో తాను టాప్ నటినని గొప్పలు చెప్పారు. అదే సమయంలో జరిగిన సైఫ్ అలీఖాన్‌పై దాడిని ఉద్దేశించి ఆమెను ప్రశ్నించగా.. తాను ధరించిన ఖరీదైన ఆభరణాల గురించి బదులిచ్చారు. ఆమె చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర చర్చకు దారితీశాయి. నెటిజన్లు ఆమె తీరును తప్పుపట్టారు. ఈక్రమంలోనే విడుదలైన 'డాకు మహారాజ్' ఓటీటీ పోస్టర్‌పై కావాలనే నెట్‌ఫ్లిక్స్ ఆమె ఫొటోను తొలగించిందని మాట్లాడుకున్నారు.

## వారి విడాకుల సమయంలో జీవితపాఠం నేర్చుకున్నా



కమల్‌హాసన్ కుమార్తెగా ఇండస్ట్రీకి పరిచయమై తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు నటి శ్రుతి హాసన్ సినీ నేపథ్యం ఉన్న కుటుంబం నుంచి వచ్చినప్పటికీ తాను ఎప్పుడూ దాన్ని దృష్టిలో పెట్టుకోలేదని తాజాగా వెల్లడించారు. ఇండస్ట్రీకి రావడానికి ముందు ఎన్నో విషయాలు తెలుసుకున్నట్లు తెలిపారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న శ్రుతి తన చిన్ననాటి విషయాలు పంచుకున్నారు. తన తల్లిదండ్రులు విడాకులు తీసుకున్న సమయంలోనే తాను జీవిత పాఠం నేర్చుకున్నట్లు చెప్పారు.

"నేను ఇండస్ట్రీకి రావడానికి ముందు నా జీవితంలో ఏం జరిగిందో చాలామందికి తెలియదు. నా తల్లిదండ్రులు విడిపోవడం నన్ను ఎంతో బాధించింది. వారిద్దరూ విడిపోయాక నేను అమ్మతో ఉన్నాను. అప్పటివరకు ఉన్న జీవితం ఒక్కసారిగా మారిపోయింది. చెన్నై నుంచి ముంబయి వచ్చేశాం. విలాసవంతమైన జీవితం దూరమైంది. అప్పటివరకూ మెర్సిడెస్ బెంజ్ కారులో తిరిగిన నేను లోకల్ ట్రైన్‌లో ప్రయాణించాను. రెండు రకాల జీవితాలు చూశాను. ఇండస్ట్రీకి వచ్చాక నాన్నతో ఎక్కువగా ఉంటున్నాను. విదేశాల్లో సంగీతం నేర్చుకున్నాను. నాకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాను. స్వతంత్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవిస్తున్నాను" అని చెప్పారు. శ్రుతిహాసన్ తల్లిదండ్రులు కమల్ హాసన్ సారిక 2004లో విడిపోయిన సంగతి తెలిసిందే.

## తెరపైకి షాబానో కేసు

'ధూమ్ ధామ్' సినిమాతో ఈ ఏడాది ప్రారంభంలోనే మంచి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది బాలీవుడ్ తార యామీ గౌతమ్. వైవిధ్యమైన కథలతో ప్రయాణం చేస్తున్న ఈమె.. ఇప్పుడు మరో ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. 1985 నాటి షా బానో వర్సెస్ అహ్మద్ ఖాన్ కేసు ఆధారంగా రూపొందుతున్న చిత్రంలో యామీ, ఇమ్రాన్ హష్మీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సినిమా మొదటి షెడ్యూల్ చిత్రీకరణ పూర్తి చేసుకుందట. ఇందులో షాబానో పాత్రలో యామీ, ఆమె భర్త అహ్మద్ ఖాన్‌గా ఇమ్రాన్ కనిపించనున్నారు. ఐదుగురు పిల్లల్ని పోషించలేక.. విడాకులిచ్చిన తన భర్త నుంచి భరణం కోసం 1973లో కోర్టును ఆశ్రయించారు షా బానో. ఇప్పుడీ కేసు ఆధారంగానే కోర్టు రూమ్ డ్రామాగా ఈ చిత్రాన్ని



తీర్చిదిద్దుతున్నారు. త్వరలో దర్శకుడు, ఇతర నటీనటుల వివరాల్ని ప్రకటించనున్నట్లు చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి.

## ఆ సినిమాలోని కొన్ని సీన్స్‌లో నా యాక్టింగ్ నచ్చలేదు..: నాని

నాని, విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ఎవడే సుబ్రమణ్యం'. నాగ్ అశ్విన్ దర్శకుడు. ఈ సినిమా విడుదలై 10 ఏళ్లైన సందర్భంగా ఇటీవల టీమ్ రీయూనియన్ నిర్వహించింది. నటీనటుల, దర్శక-నిర్మాతలతో పాటు సినిమా కోసం వర్క్ చేసిన టీమ్ అందరూ కలిశారు. ఈ రీ యూనియన్‌ని ఉద్దేశించి నాని తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పదేళ్ల తర్వాత టీమ్ అందరినీ కలుసుకోవడం ఎమోషనల్‌గా అనిపించిందన్నారు.



"విజయ్, నేను, నాగ్ అశ్విన్ ఇప్పటికీ టచ్‌లోనే ఉన్నాం. వీలున్నప్పుడు మాట్లాడుకుంటాం. సినిమాలు విడుదలైనప్పుడు సందేశాలు పంపించుకుంటాం. పదేళ్ల తర్వాత టీమ్ అంతా ఒకేచోట కలవడం ఆనందంగా అనిపించింది. స్కూల్ రీయూనియన్‌లా అనిపించింది. మా సినిమా కోసం వర్క్ చేసిన వాళ్లు చాలా మంది పెద్దవాళ్లు అయ్యారు. రీ యూనియన్‌లో సినిమా ప్రదర్శించారు. అందులోని కొన్ని సీన్స్ చూసినప్పుడు నా యాక్టింగ్ బాలేదనిపించింది. ఇంకాస్త బెటర్‌గా చేస్తే బాగుండేదనే ఫీలింగ్ వచ్చింది" అని నాని చెప్పారు.

'హిట్ 3' దర్శకుడు శైలేశ్ కొలను గురించి మాట్లాడుతూ.. "శైలేశ్‌కు నాతో ఎప్పటి నుంచో వర్క్ చేయాలనే ఆలోచన ఉంది. కాకపోతే మొదట్లో అతడు ఎప్పుడూ నాతో ఆ విషయాన్ని చెప్పలేదు. 'హిట్ 1', 'హిట్ 2' చిత్రాలకు సంబంధించిన ఐడియాలు శైలేశ్ చెప్పినప్పుడు ఆసక్తిగా అనిపించి ఆయా చిత్రాలను నిర్మించాను. ఆయా చిత్రాల గురించి మేమిద్దరం డిస్కస్ చేసుకునేవాళ్లం. అంతేకానీ, వాటిల్లో యాక్ట్ చేయమని నన్నెప్పుడూ అడగలేదు. 'హిట్ 2'లో అతిథి పాత్ర గురించి మాట్లాడుకున్నప్పుడు.. 'నేను చేయనా?' అని అడిగా. దానికి అతడు ఎంతో ఆనందించాడు. సంతోషంతో ఒక ఎమోషనల్ సందేశం పంపించాడు. ఆరోజు అర్థమైంది. అతడికి నాతో సినిమా చేయాలని ఉందని. కాకపోతే దానిని నాతో చెప్పలేకపోయాడని" అని తెలిపారు. మే 1న ఈసినిమా విడుదల కానుంది. శ్రీనిధి శెట్టి కథానాయిక. ఇందులో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ పోలీస్ అధికారిగా కనిపించనున్నారు.

## శర్వానంద్‌తో మళ్లీ జోడి కడుతున్న అనుపమ.!

టాలీవుడ్ నటుడు శర్వానంద్ తన కెరీర్‌లో తొలి పాన్ ఇండియా చిత్రం చేయబోతున్న విషయం తెలిసిందే. సంపత్ నంది ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. 1960ల చివర్లో ఉత్తర తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో జరిగిన కథ ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. మరపురాని అనుభూతిని కలిగించే పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా రాబోతుందని మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు.



ఇప్పటికే మూవీ కోసం పూర్తిగా మేకోవర్ అయ్యాడు శర్వానంద్. మే మొదటివారం నుంచి షూటింగ్ శరవేగంగా ప్రారంభంకాబోతుండగా.. ఈ సినిమా కోసం హైదరాబాద్ సమీపంలో 15 ఎకరాల్లో ఓ భారీ సెట్‌ను సిద్ధం చేశారు. ఇదిలావుంటే ఈ మూవీలో కథానాయికకు సంబంధించి సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈ మూవీలో హీరోయిన్‌గా అనుపమ పరమేశ్వరన్ నటించబోతున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. గతంలో శర్వానంద్, అనుపమ కలిసి శతమానం భవతి అనే సినిమాలో నటించారు. దిల్ రాజ్ నిర్మాణంలో వచ్చిన ఈ చిత్రం సూపర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ జోడి మళ్లీ జత కడుతుండడంతో భారీ అంచనాలున్నాయి. ఈ చిత్రానికి కెమెరా: సౌందర్ రాజన్.ఎస్, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, సమర్పణ: లక్ష్మీ రాధామోహన్, నిర్మాణం: శ్రీసత్యసాయి ఆర్ట్స్.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com